Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

బుధవారం WEDNESDAY || 15.10.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 62 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




# ఎపిని అడ్డుకోండి




హైదరాబాద్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు టెండర్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం సీడబ్ల్యూసీకి లే ఖ రాసింది. పోలవరం –బనకచర్ల లింక్ ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నపటికీ ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇటీవలే ఏపీ ప్రభుత్వం కొత్త టెండర్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌పై తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా టెండర్‌ను రద్దు చేయాలని సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. బనకచర్ల టెండర్, సర్వే నిలిపివేయాలని వి జ్ఞప్తి చేసింది. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం – బనకచర్ల లింక్ ప్రా జెక్టును ఆమోదించవద్దని కోరింది. పోలవరం డీపీఆర్‌కు విరుద్ధంగా ఈ టెండర్ ఉందని తెలంగాణ ఆరోపించింది.

2వ పేజీ లో...

# హాలో ఏపీ... ఓకే గూగుల్

**– విశాఖలో గూగుల్ ఏఐ హబ్ పెట్టుబడుల తొలి ప్రతిపాదన... రూ.87,520 కోట్లు! మంగళవారం దీని విలువ 1.36 లక్షల కోట్లకు పెరిగింది! ఏపీకి వచ్చిన అతి భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే!**




**– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మితిమీరిన సుంకాలతో భారత్‌పై గుడ్లురుముతున్న సమయంలోనే... అదే దేశానికి చెందిన 'గూగుల్' భారత్‌లో అతి భారీ పెట్టుబడిపై ఒప్పందం కుదుర్చుకోవడం విశేషం. ఇది ప్రపంచ దేశాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.**

న్యూఢిల్లీ, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): పెట్టుబడులపరంగా రాష్ట్ర చరిత్రలోనే... ఇంకా చెప్పాలంటే భారత దేశంలోనే సరికొత్త అధ్యాయం మొదలైంది. భారత్‌లో గూగుల్ అతిపెద్ద పెట్టుబడికి ఏపీలోని విశాఖ కేంద్రంగా మారుతోంది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్టు అంతర్జాతీయ ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని తాజ్ మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో గూగుల్–ఏపీ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఏఐ డేటా సెంటర్ ఏర్పాటులో భాగంగా గూగుల్ 10 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడుతుందని రాష్ట్రప్రభుత్వం భావించగా... అది 15 బిలియన్ డాలర్లకు చేరింది. "ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం వచ్చే ఐదేళ్ల కాలంలో 15 బిలియన్ డాలర్ల(రూ.1,33,000 కోట్లు) పెట్టుబడులు పెడతాం" అని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అమెరికా వెలుపల పెట్టుబడుతున్న అతి భారీ పెట్టుబడి ఇదే అని గూగుల్ స్పష్టం చేసింది. అమెరికా వెలుపల ఏర్పాటవుతున్న అతిపెద్ద 'ఏఐ హబ్' కూడా ఇదే కానుంది. గూగుల్ గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తుంది. దీనిని దశలవారీగా పెంచుతూ పోతుంది.


2వ పేజీ లో...

## మాగంటి సునీతపై కేసు నమోదు



హైదరాబాద్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, ఆమె కూతురిపై కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో జూబ్లీహిల్స్ పోలీసులు ఎంసిసి కేసు నమోదు చేశారు. మాగంటి సునీత ఆమె కూతురు మాంగటి అక్షర యూసుఫ్‌గూడ, వెంకటగిరి ఏరియాలో శుక్రవారం ప్రార్థనల తర్వాత మజీద్ ప్రాంతానికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ విషయం తెలియడంతో కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సునీత, అక్షర, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, మరో నలుగురిపై కేసు నమోదు చేశారు.

## బీహార్ ఎన్నికలు.. బిజెపిలో చేరిన 25 ఏళ్ల సింగర్



పాట్నా అక్టోబర్, 14: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ లో రాజకీయ పార్టీలు సన్నదమవుతున్నాయి. అలాగే, పార్టీలల్లో చేరికలు కూడా జరుగుతున్నాయి. తాజాగా ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్(25) మంగళవారం భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో చేరింది. మధుబని జిల్లాలోని బెనిపట్టికి చెందిన ఠాకూర్ రాజకీయాల్లోకి రావాలనే తన కోరికను గతంలో వ్యక్తం చేసింది. రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గం నుండి పోటీ చేయాలనుకుంటున్నానని తెలిపింది. బీహార్‌లోని మధుబని జిల్లాలో జన్మించిన మైథిలి, ఆమె ఇద్దరు సోదరులతో కలిసి.. వారి తాత మరియు తండ్రి వద్ద జానపద, హిందుస్తానీ శాస్త్రీయ సంగీతం, హార్మోనియం, తబలాలో శిక్షణ పొందారు. భోజ్‌పురి, హిందీ భాషలలో బీహార్ సాంప్రదాయ జానపద పాటలను మైథిలి పాడింది. బీహార్ జానపద సంగీతానికి ఆమె చేసిన కృషికి గాను 2021లో సంగీత నాటక అకాడమీ నుండి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్‌ను అందుకుంది.

# గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు




హైదరాబాద్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ స ర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్– 2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించను న్న ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో మంగళవారం సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్–2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని సిఎస్ తెలిపారు. వారిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులను ఆహ్వానిస్తున్నట్లు సిఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. ఈ కార్యక్ర మానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటలలోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ అన్నారు. రెవెన్యూ, హెూం, జిఎడి కార్యదర్శులు సమన్వయంతో ఈ నియామకాల్లో అధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున రెవెన్యూ, హెూం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాల్లో సర్వీస్‌లో ఉంటారని, వారికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వీ, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టికె శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# మల్లోజుల లొంగుబాటు

హైదరాబాద్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను దాదా అలి యాస్ వివేక్ ఆయు ధాలు వీడారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మల్లోజుల వేణుగోపాల్ 60 మంది మావోయిస్టులతో పాటు పెద్ద ఎత్తున ఆయు ధ సామాగ్రితో మంగళవారం గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. సాయుధ పోరాటంతో రాజ్యాధికారం సాధించడం సాధ్యం కాదని, ఆయుధాలు విడిచి ప్రజాస్వామ్య పద్ధ తుల్లో ఉద్యమించాలన్న అభిప్రాయంతో ఉన్న మల్లోజుల 44 ఏళ్ల అజ్ఞాత వాసాన్ని వీడి ఎట్టకేలకు జన జీవన ప్రవంతిలో కలిశారు. 1956 మే 10వ తేదీన జన్మించిన మల్లోజుల వేణుగోపాల్ బీకాం విద్యనభ్యసించారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనుదాదా తలపై కేంద్ర ప్రభుత్వం రూ. ఆరు కోట్ల రివార్డును ప్రకటించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మల్లోజుల వేణు 2011 నవంబర్ 24న పశ్చిమ బెంగాల్లోని వెస్ట్ మిద్నాపూర్‌లో జరిగిన ఎన్ కౌంటర్లో హతమైన మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి సొంత తమ్ముడు కావడం గమనా ర్హం. మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటును స్వాగతిస్తున్నట్లు ఛత్తీస్ గఢ్ డిప్యూటి సిఎం విజయ్ వర్మ ధృవీకరించారు. మావోయిస్టు నేతలు జనజీవన ప్రవంతిలో



కలవడాన్ని హర్షిస్తున్నామన్నారు. నక్సలిజాన్ని అంతం చేయాలని బస్తర్ ప్రజలు నిర్ణయించుకున్నారని, ఏడాది క్రితం పొలిట్ బ్యూరోలో మహిళా సభ్యురాలు లొంగిపోయారని, ఇవాళ ఆమె భర్త లొంగి పోయారని తెలిపారు. జనజీవనస్రవంతిలో కలిసేవారందరినీ తాము స్వాగతిస్తామని ఆయనన్నారు. మావోయిస్టు పార్టీని విడిచిపెట్టిరానివారితో తమ భద్రతాబలగాలు సరైన రీతిలో స్పందిస్తాయని చెప్పారు.

2వ పేజీ లో...

# తమిళనాడు మద్యం కుంభకోణం దర్యాప్తుపై ఈడీని నిలదీసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కు సంబంధించిన మద్యం కుంభకోణానికి సంబంధించి దర్యాప్తు ఎంతవరకూ వచ్చిందని సుప్రీంకోర్టు మంగళవారం నాడు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ను ప్రశ్నించింది. మర్చిలో నిర్వహించిన రెండు దాడులపై ఆరు నెలల్లో రెండో సారి కోర్టు దర్యాప్తు సంస్థను ప్రశ్నించింది. వివరణ కోరింది.తమిళనాడు మద్యం కేసులో సుప్రీంకోర్టు పెడరలిజం వాదానికి ఏమైందని ప్రధానంగా ప్రశ్నించింది. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ ఈడీ ని నిలదీస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి దర్యాప్తు చేసే హక్కును మీరు తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రం నేరాన్ని దర్యాప్తు చేయడం లేదా, మీరే ఆ రాష్ట్రానికి వెళ్లి దాన్ని చేయగలరా అని సీజేఐ ప్రశ్నించారు. విచారణ కొనసాగుతున్న సమయంలో ఇంతకంటే ఎక్కువ వ్యాఖ్యానించడం భావ్యం కాదని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.ఈ కేసులో మంగళవారం నాడు తమిళనాడు ప్రభుత్వం తరుపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి వాదించారు. ఆరోపించిన నేరాలపై పోలీసులు కేసులు నమోదు చేసినప్పటికీ, ప్రభుత్వరంగ సంస్థపై దాడులు చేసి, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలా స్వాధీనం చేసుకుంటారని వారు ప్రశ్నించారు. ఇప్పటికే ఆరు ఎఫ్ఐఆర్ లు దాఖలు కాగా, ఈడీ ఎందుకు దర్యాప్తులో జోక్యం చేసుకుంటోందని కపిల్ సిబల్ ప్రశ్నించారు. కాగా, రోహత్గీ ప్రశ్నిస్తూ, టస్మాక్ సిబ్బంది గోప్యతా హక్కుకు ఏమైంది. వారు సిబ్బంది మొబైల్ లను ఎలా లాక్ చేసుకుంటారు అని ప్రశ్నించారు.ఈడీ తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తన వాదన వినిపిస్తూ, రాష్ట్రం ఇప్పటికే 47 పోలీసు కేసులు నమోదు చేసిందని,ఈడీ మనీలాండరింగ్ అంశాన్ని మాత్రమే దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# 20 మంది సజీవ దహనం



జైసల్మేర్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): రాజస్థాన్‌లోని జైసల్మేర్ నుంచి జోథ్‌పూర్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగి 20 మంది సజీవ దహనమయ్యారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితులను స్థానిక జవహర్‌ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశా యి. జైసల్మేర్ నుంచి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రైవేట్ బస్సు జోథ్‌పూర్ బయలుదేరింది. జైసల్మేర్‌కు 20కిమీ దూరంలో థాయత్ గ్రామ సమీపంలో బస్సు వెనుక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, క్షణాల్లోనే బస్సంతా వ్యాపించాయి. దీంతో ప్రయాణికులు భయంతో కేకలు వేయడంతో స్థానికులు స్పందించి ఫైర్ సిబ్బందికి తెలియజేశారు. బాధితులకు సహాయ చ ర్యలు చేపట్టారు. బస్సులో మొత్తం 57మంది ప్రయాణికులు ఉన్నారు. మృ తుల్లో నలుగురు మహిళలు, ముగ్గురు పిల్లలు, ఉ న్నారని జైసల్మేర్ మున్సిపల్ కౌన్సిల్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ క్రిష్ణపాల్ సింగ్ రథోర్ వెల్లడించారు. బస్సులో ఉన్న వారిలో కొందరు కిటికీలు పగుల గొట్టి బయటపడ్డారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. బస్సు ఇంజిన్ లేదా వైరింగ్ షార్టు సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు. రాజస్థాన్ సిఎం భజన్‌లాల్ శర్మ మృతుల కుటుంబాలకు సంతాపం వెలిబుచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# హలో ఏపీ... ఓకే గూగుల్



**1వ పేజీ తరువాయి**

**కనెక్టింగ్ ది వరల్డ్...**

ప్రపంచవ్యాప్తంగా గూగుల్ యూజర్లకు మరింత వేగంగా సేవలందించేలా విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటవుతుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్, యూట్యూబ్, గూగుల్ క్లౌడ్, జీ-మెయిల్ తదితర సేవలను ఈ ఏఐ హబ్ ద్వారానే గూగుల్ అందిస్తుంది. భారత్‌తో మొత్తంగా విశాఖ నుంచి 12 దేశాలకు కనెక్టివిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా సబ్ సీ (సముద్ర గర్భం) కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ నిర్మిస్తోంది. 20 లక్షల మైళ్లకంటే పొడవైన సబ్ సీ కేబుల్ ద్వారా విశాఖపట్నం ప్రపంచానికి కనెక్టివిటీ కేంద్రంగా మారుతుంది.

**మేలి మలుపు...**

గూగుల్ ఏఐ హబ్... విశాఖ నగరానికి, నవ్యాంధ్ర కే కాదు, మొత్తం దేశ ఐటీ రంగ ప్రస్థానంలోనే మేలి మలుపులాంటిది. పెట్టుబడుల పరంగా.. ఉద్యోగాల కల్పనలోనూ కొత్త చరిత్ర సృష్టించనుంది. 2029 నాటికి రాంబిల్లి, అడవివరం, తర్లువాడలో మూడు ఏఐ డేటా సెంటర్లను నిర్మించి కార్యకలాపాలను ప్రారంభిస్తామని గూగుల్ ప్రకటించింది. వీటిలో... లక్షన్నర నుంచి రెండు లక్షల మంది నిపుణులు పని చేసే అవకాశముంది. ప్రస్తుతం గిగావాట్ సామర్థ్యంతో ఏర్పాటవుతున్న ఏఐ హబ్... దశలవారీగా నాలుగు గిగావాట్లకు చేరనుంది. అప్పటికి ఉద్యోగుల సంఖ్య కూడా రెట్టింపవుతుంది.

**కూటమి సర్కారు చొరవతో...**

2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే.. సీఎం చంద్రబాబు విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించారు. ప్రఖ్యాత టీసీఎస్, కాగ్నిజెంట్, అదానీ డేటా సెంటర్లు కార్యకలాపాలు చేపడతామంటూ ప్రతిపాదించాయి. 2014-19 మధ్య కాలంలోనే విశాఖను ఆర్థిక రాజధానిగా చేయాలన్న ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఆ దిశగా చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించారు. కానీ వైసీపీ వచ్చాక.. విశాఖను సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు తప్ప, అభివృద్ధిపై దృష్టి సారించలేదనే ఆరోపణలున్నాయి. ప్రోత్సాహకాలను ఆపేయడంతో అప్పుడప్పుడే రెక్కలు విచ్చుకుంటున్న ఐటీ రంగం కుదేలైపోయింది. విశాఖలో ఐటీ సంస్థలు, స్టార్టప్ యూనిట్లు మూతపడ్డాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పురోగతి మొదలైంది.

**మళ్లీ అవే కు..విమర్శలు!**

గతంలో హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలకు రాయితీలు ఇచ్చినప్పుడు వచ్చినట్లే... ఇప్పుడు గూగుల్ ఏఐ హబ్‌కు ఇస్తున్న రాయితీలపైనా రాజకీయ కువిమర్శలు మొదలయ్యాయి. 'వేల కోట్ల రాయితీలు ఇచ్చేస్తారా' అంటూ సామాజికవేత్తల ముసుగులో కొందరు రాగాలు తీస్తున్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో తక్కువ ధరకే భూములు, స్టాంపు డ్యూటీ మినహాయింపు, విద్యుత్, మంచినీటి వసతుల కల్పనను పలు పార్టీలు, సంఘాలు విమర్శించాయి. కానీ ఆ చర్యల కారణంగానే 'సైబరాబాద్' అనే కొత్త నగరం ఆవిష్కృతమైంది. విశాఖలోనూ ఇదే జరగనుందని అధికారులు పేర్కొంటున్నారు. గూగుల్ రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుండగా... రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్ల విలువైన రాయితీలు ప్రకటించింది. "ఇతర మెగా పరిశ్రమలకు ఇచ్చినట్లుగానే గూగుల్‌కూ విద్యుత్ రాయితీ ఇచ్చాం. అయినప్పటికీ... గూగుల్ తమ సొంత గ్రీన్ ఎనర్జీని వినియోగించుకుంటుంది. పోలవరం ఎడమ కాలువ నుంచి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా గోదావరి జలాలను తరలిస్తున్నాం. గూగుల్‌తోపాటు ఇతర పరిశ్రమలకు ఆ నీటినే అందిస్తాం" అని అధికారులు తెలిపారు.

**విశాఖకు మహర్దశ**

తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంగా, నవ్యాంధ్ర వాణిజ్య రాజధానిగా, ఐటీ కేంద్రంగా, ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా ఉన్న విశాఖకు 'గూగుల్' రాకతో మరింత మహర్దశ పట్టడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్‌కు 'మైక్రోసాఫ్ట్' రాకతో ఇతర అనేక అనుబంధ, సంబంధిత కంపెనీలు తరలి వచ్చాయి. ఐటీ రంగ వికాసానికి అవసరమైన 'ఎకో సిస్టమ్' అభివృద్ధి చెందింది. విశాఖలోనూ ఇదే జరగనుందని... గూగుల్ ఐఏ హబ్ ఏర్పాటుతో అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకూ వేదికగా మారుతుందని చెబుతున్నారు. మంగళవారం ఢిల్లీలో గూగుల్‌తో ఒప్పందం కుదురుతున్న సమయంలోనే... మరో 4 ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెడతామంటూ ముందుకొచ్చాయని ఒక ముఖ్య అధికారి వెల్లడించారు. మరో 15 ఐటీ సంస్థలు కూడా పెట్టుబడుల ప్రతిపాదనలు అందించినట్లు సమాచారం. వీటిపై మరింత స్పష్టత వచ్చాక... ఎస్ఐపీబీ ఆమోదించేదాకా ఈ వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు చెబుతున్నారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు చుక్కెదురు

హైదరాబాద్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మంగళవారం సుప్రీం కోర్టులో జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవ్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. విచారణ అనంతరం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కంప్యూటర్ క్లౌడ్, ఐ క్లౌడ్ పాస్‌వర్డ్ రీసెట్ చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అలాగే ప్రభాకర్ రావుకు అరెస్టు నుంచి కల్పించిన స్పెషల్ రిలీఫ్‌ను న్యాయస్థానం పొడిగించింది. తదుపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు ఏ మాత్రం సహకరించడం లేదని ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌తో పాటు స్పెషల్ ప్రొటెక్షన్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ క్రమంలో ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినించారు. మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు కేసు దర్యాప్తునకు సహకరించడం లేదని, ఆయన్ను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అప్పగించాలని కోర్టుకు తెలిపారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ ద్వారానే నిజాలు బయటికి వస్తాయన్నారు. ప్రభుత్వం మారగానే హార్డ్ డిస్క్‌లో డేటా ధ్వంసం చేసి, కొత్తగా 50 హార్డ్ డిస్కులు ఆ స్థానంలో ఉంచారని న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, బిల్డర్లు, వ్యాపారుల ఫోన్లు టాప్ చేశారని ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. నక్సలైట్ల పేరుతో ఈ కార్యక్రమాలన్నీ చేసినట్లు తెలిపారు. డిజిటల్ డివైసెస్‌లో డేటా ఫార్మా చేశారని, ఐ ఫోన్, ఐ క్లౌడ్ పాస్వర్డ్ ఇవ్వడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. డేటా మొత్తం డిలీట్ చేసి డివైసెస్ తమకు ఇచ్చారని ప్రభుత్వం తరఫున న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు తరఫున న్యాయవాది శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు డివైస్ రీసెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఆయన్ను ఇప్పటికే 11సార్లు పిలిపించి సుమారు 80 గంటల పాటు విచారణ జరిపినట్లు తెలిపారు. డేటాను ప్రభాకర్ రావు డిలీట్ చేయలేదని డిపార్ట్‌మెంట్ డిలీట్ చేసిందని చెప్పారు. విచారణకు సహకరించడంలేదు అనడంలో వాస్తవం లేదని, విచారణ అంతా వీడియో రికార్డుల సమక్షంలోనే జరిగిందని కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం కేసులో సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు ఇవ్వాల్సిందేనని తెలిపింది. అదే విధంగా యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం ధ్వంసం చేసినట్లుగా, నిందితుడు ప్రయత్నించనట్లుగా తేలితే తదుపరి చర్యలపై తాము నిర్ణయం తీసుకుంటామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 18 వతేదీకు వాయిదా వేసింది.



# ఫ్రెషర్స్‌కే డిసిసి పీఠం

హైదరాబాద్, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కొత్త మెలిక పెట్టి అందరికీ షాక్ ఇచ్చింది. ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్న వారు రెండో సారి పోటీ చేయరాదని, అధ్యక్ష పదవిని ఆశించే వారు పార్టీ లో ఐదేళ్ళ పాటు ఉండాలన్న మొదలైన నిబంధనలు విధించింది. మంగళవారం ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ ముఖ్య నేతలతో, జిల్లా పార్టీ నాయకులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఢిల్లీలో ఉన్న పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా జూమ్‌లో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికకు ఆశావాహుల జాబితాను సిద్ధం చేసి అధిష్ఠానానికి అందజేసేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన ఇరవై రెండు మంది పరిశీలకులు కూడా ఈ జూమ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ జూమ్‌లో మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి ఆర్గనైజేషన్ ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ తాజాగా డిసిసి అధ్యక్షుల ఎన్నికకు కొన్ని నిబంధనలు పెట్టారని చెప్పారు. ఈ నిబంధనల ప్రకారం డిసిసి అధ్యక్ష పదవిని ఆశించే నాయకుడైనా, కార్యకర్త అయినా, ద్వితీయ శ్రేణి నాయకుడైనా ఐదేళ్ళ పాటు పార్టీలో ఉన్న వారే అర్హులని చెప్పారు. అంతేకాకుండా వారు పూర్తిగా క్రమశిక్షణ గల వారై ఉండాలని, ఎటువంటి వివాదాలు, కోర్టు కేసుల్లో ఉండరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఉన్న వారు రెండో సారి అంటే ఈ దఫా ఆశించరాదని, పోటీకి దిగరాదని స్పష్టం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని కొత్త వారికీ అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈ నిబంధనను పార్టీ అధిష్ఠానం తమకు చెప్పిందని వారు తెలిపారు.

# మల్లోజుల లొంగుబాటు

**1వ పేజీ తరువాయి**

కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని, ఇందుకోసం తాత్కాలికంగా ఆయుధాలను పక్కనబెడతామని పేర్కొంటూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తరఫున అభయ్ పేరుతో మీడియాకు గత నెలలో ఒక లేఖ విడుదలైంది. అయితే అభయ్ ప్రతిపాదనకు మావోయిస్టు అగ్రనేతలు, క్యాడర్ మద్దతు ఉందా లేదా అనే దానిపై స్పష్టత లేదు. తాత్కాలికం గా ఆయుధాలు విడిచిపెడతామని, శాంతిచర్చలకు సిద్ధమని పేర్కొంటూ లేఖ విడుదల చేసిన నెలరోజుల్లో మల్లోజుల వేణుగోపాల్ 60 మంది మావోయిస్టులతో కలిసి లొంగిపోయారు. దేశం నుంచి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడానికి 2026 మార్చి 31ని కేంద్ర ప్రభుత్వం డెడ్‌లైన్‌గా పెట్టుకుంది.

**ఏటూరు నాగారం దళం సభ్యుడిగా 'మల్లోజుల' ఉద్యమ ప్రస్థానం**

పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మల్లోజుల మధురమ్మ, వెంకటయ్యల కుమారుడైన మల్లోజుల వేణు 1981లో తాను ఎంచుకున్న సిద్ధాంతం కోసం అడవి బాట పట్టి ఏటూరు నాగారం దళం సభ్యుడిగా ఉద్యమ ప్రస్థానం ప్రారంభించారు. 1982లో మహదేవపూర్ పోలీసులు మల్లోజులను అరెస్టు చేయగా, 1983లో విడుదల కావడంతో తిరిగి దళంలోకి వెళ్లారు. 1993లో డీకేఎస్‌ఆర్సీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో పొలిట్ బ్యూరో మెంబర్ పదోన్నతి లభించింది. తన తండ్రి వెంకటయ్య గతంలో మరణించినా ఎన్ కౌంటర్‌లో తన సోదరుడు, మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల కోటేశ్వర్రావు అలియాస్ కిషన్ జీకి హతమైనా, గతంలో మాతృమూర్తి మధురమ్మ మరణించినప్పటికీ మల్లోజుల వేణు వారెవరీ అంత్యక్రియలకు సైతం దూరంగా ఉన్నారు.

44 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో అడవి బాట పట్టిన నాటి నుంచి ఇప్పటివరకు ఏనాడు ఆయన కన్న ఊరికి కాని, పుట్టిన ఊరికి కాని అడుగు పెట్టలేదు. ప్రస్తుతం ఆయన లొంగిపోయిన నేపథ్యంలో కుటుంబ సభ్యులతోపాటు పెద్దపల్లి వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. మావోయిస్టు పార్టీలో ఏర్పడ్డ విభే దాలు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు పకడ్బందీ దాడులు నిర్వహిస్తుండడంతో మల్లోజుల లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు ఇటీవల ప్రచారం జోరందుకుంది. కాగా, ఆయన సతీమణి విమల చంద్ర సిద్ధం 2025 జనవరి 1న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు.

# ఎపిని అడ్డుకోండి

**1వ పేజీ తరువాయి**

కాగా ఇటీవలే ఈ ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని, సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా తెలంగాణ అభ్యంతరాలు తెలిపామని, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ మేం ఆలమట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తున్నామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ట్రైబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించామని, ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడబోమని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

**దేవాదుల ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయాలి**

దేవాదుల ప్రాజెక్టు పురోగతిని సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి డి. సీతక్క , ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికైన ప్రతినిధులతో కలిసి జె. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం (జెసిఆర్‌డిఎల్ఐఎస్) పురోగతిని సమీక్షించారు. నిర్ణీత గడువు లోగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. అన్ని విధానపరమైన అడ్డంకులను తొలగించాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, ఉత్తర తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలలోని ప్రతి రైతుకు నీటిపారుదల ప్రయోజనాలు చేరేలా చూడాలని ఆయన నీటిపారుదల శాఖను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గంగారం గ్రామం సమీపంలోని గోదావరి నది నుండి 38.16 టిఎంసి నీటిని లిఫ్ట్ చేయడానికి రూపొందించబడిన దేవాదుల పథకం, హన్మకొండ, వరంగల్, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం, యాదాద్రి, సూర్యాపేట, సిద్దిపేట జిల్లాల ఎగువ, పాక్షిక శుష్క ప్రాంతాల్లో 5.57 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి రూపొందించబడిందని అధికారులు మంత్రికి తెలిపారు.

తాజా పురోగతి నివేదిక ప్రకారం ఇప్పటి వరకు మొత్తం నీటిపారుదల సామర్థ్యం మొత్తం 5.56 లక్షల ఎకరాల్లో 3.17 లక్షల ఎకరాలు. భూగర్భజలాల ద్వారా సాగునీరు అందించే 58,028 ఎకరాలతో కలిపి, మొత్తం ఆయకట్టు సామర్థ్యం పూర్తయిన తర్వాత 6.14 లక్షల ఎకరాలకు చేరుకుంటుందన్నారు. సవరించిన ప్రాజెక్టు వ్యయం రూ. 18,500 కోట్లకు గాను రూ. 14,269.63 కోట్లు ఖర్చు చేయగా మిగిలిన పనులను పూర్తి చేయడానికి రూ. 4,230 కోట్లు మిగిలి ఉన్నాయన్నారు. ఖర్చు చేసిన మొత్తం మొత్తంలో సివిల్ పనులకు రూ. 11,667.85 కోట్లు, భూసేకరణకు రూ. 1,343.06 కోట్లు, హైడ్రో-మెకానికల్, ఎలక్ట్రో-మెకానికల్ ఇన్‌స్టాలేషన్‌లకు రూ. 1,170.63 కోట్లు ఖర్చయ్యాయని పేర్కొన్నారు. సమావేశంలో సమర్పించిన నివేదిక ప్రకారం ప్రణాళిక ప్రకారం 2,430.82 కిలోమీటర్లలో 1,663.10 కి.మీ. మట్టి తవ్వకం పూర్తయిందని, 702.62 కిలోమీటర్లలో 669.66 కి.మీ. పైపులైన్లు వేయబడ్డాయని తెలిపారు. ప్రణాళిక చేసిన 16,113 నిర్మాణాల్లో 8,510 పూర్తయ్యాయని, 1,202.14 కిలోమీటర్లలో 799.80 కి.మీ కాలువ లైనింగ్ పూర్తయిందన్నారు. 46 ట్యాంకులకుగాను 39, 21 పంప్ హౌస్‌లకు గాను 18 పనిచేస్తున్నాయన్నారు.

**సాగునీటి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయండి : స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**


సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ములుగు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. అలాగే గోదావరి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని కోరారు. ములుగు పెండింగ్ ప్రాజెక్ట్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ములుగు పెండింగ్ ప్రాజెక్ట్ ల పనుల పురోగతి పై నివేదిక సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు.

**మంత్రుల మధ్య ఎలాంటి విభేదాలు లేవు : చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

తెలంగాణలో కేబినెట్ మంత్రుల మధ్య విభేదాలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని, ఎలాంటి విభేదాలు లేవన్నారు. మంగళవారం సచివాయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన శాఖ, జిల్లా అభివృధి పనులపై ఫోకస్ పెట్టానని, ఇరిగేషన్ శాఖలో అవినీతి ఆరోపణలు అవాస్తవం అని చెప్పారు. బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానన్నారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా హక్కులను వదులుకోబోమన్నారు. బనకచర్ల, ఆల్మట్టిపై మేము నిబంధనల ప్రకారం ఫైట్ చేస్తున్నామని కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందన్నారు. కేసీఆర్ పదేళ్లలో చేసిందేమి లేదని కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా భారత దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని, త్వరలోనే మహారాష్ట్ర వెళ్లబోతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కోసం 25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

# అవేం పొగడ్తలు.. మాటలతో ట్రంప్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన పాక్ ప్రధాని

కైరో : ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం ముగింపునకు సంబంధించి ఈజిప్టు లోని షర్మ్ షేక్‌లో శాంతి ఒప్పందంపై దేశాధినేతలు సంతకాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఆయనంత గొప్ప అధ్యక్షుడు లేడన్నట్టు వ్యాఖ్యలు చేశారు. షరీఫ్ మాటలకు ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. చివరికి తాను మాట్లాడాల్సింది ఏమీ లేదంటూ చేతులెత్తేసి , ఇంటికి వెళ్లిపోదామంటూ షరీఫ్‌తో చమత్కరించారు. షెహబాజ్ మాట్లాడుతూ.. "ఈరోజు చరిత్రలో గొప్ప రోజుల్లో ఒకటి. ఎందుకంటే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అవిశ్రాంత ప్రయత్నాల తరువాత గాజాలో శాంతి సాధన అయింది. ఆయన నిజంగా శాంతిని కోరుకునే వాడు. ట్రంప్ ఈ ప్రపంచాన్ని శాంతి, శ్రేయస్సుతో జీవించేలా చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారు" అని కొనియాడారు. ఈ సందర్భంగా పాక్ భారత్ మధ్య జరిగిన సంఘర్షణను కూడా ట్రంపే ఆపారంటూ క్రెడిట్ ఇచ్చేశారు. ' భారత్ పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంతో పాటు కాల్పుల విరమణ సాధించడానికి ట్రంప్ అసాధారణ ప్రయత్నాలు చేశారు. భారత్-పాక్ రెండూ అణ్వాస్త్ర శక్తులు. ఆ నాలుగు రోజుల్లో ట్రంప్, ఆయన అద్భుతమైన బృందంతో జోక్యం చేసుకోకపోతే, ఆ ఘర్షణలు పశ్చిమాసియాకు విస్తరించి ఉండేవి. ఏం జరిగిందో చెప్పేందుకు కూడా ఎవరూ మిగిలే వారు కాదు. ఇందుకు గాను నోబెల్ శాంతి బహుమతికి పాక్ ఆయనను నామినేట్ చేసింది. ఇది అందుకునేందుకు ఆయన అర్హుడు. ఇప్పటివరకు ఏడు యుద్ధాలు ఆపారు. ఇది



ఎనిమిదవది ' అంటూ షరీఫ్ తన ప్రసంగాన్ని ముగించారు. షరీఫ్ ప్రసంగం నేపథ్యంలో అక్కడే ఉన్న ఇటలీ ప్రధాని జార్జియా మెలోని నోటిమీద చేయి వేసుకొని చూస్తూ ఉండిపోయారు. షరీఫ్ ప్రసంగం అనంతరం ఆసక్తికర చోటు చేసుకుంది. షరీఫ్ ప్రశంసలతో ఉబ్బితబ్బిబ్బయిన ట్రంప్ ఇది తాను ఊహించలేదన్నారు. ఇంకా తాను మాట్లాడేందుకు ఏమీ లేదంటూ ... ఇంటికి వెళ్దాం అంటూ చమత్కరించారు. దీంతో ఆ ప్రాంగణం మొత్తం నవ్వులు విరిశాయి.

## ఉచిత మగ్గం వర్క్స్ శిక్షణకు మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలి

**- ఈ నెల 20 నుంచి ఉచిత మూడో బ్యాచ్ ఉచిత మగ్గం వర్క్స్ శిక్షణ**
**- 45వ వార్డు మాజీ, తాజా కౌన్సిలర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి పావని కృపాకర్**




సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద రామానంద తీర్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో బ్యాచ్ మగ్గం వర్క్స్ ఉచిత శిక్షణకు మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి పావని కృపాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి మూడో బ్యాచ్ మహిళలకు మగ్గం వర్క్ ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాణించేందుకు తోడ్పడుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు తమ పేర్లను ఈనెల 20 వరకు సెల్ : 9948039563 కి నమోదు చేసుకుని ఉచిత శిక్షణను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

## ఈనెల 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**- ఈనెల 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు**
**- పోలీసు ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొనాలి**
**- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**
**- ఉత్సాహవంతులైన వారికి పోలీస్ ప్రతిభ తెలిపే లఘు చిత్రాలు (షార్ట్ ఫిల్మ్స్), ఫోటోలపై పోటీ**
**- జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్**



సూర్యాపేట క్రైమ్, అక్టోబర్ 14 (సూర్య సేన) : విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపుకుంటున్నామని జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈనెల 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యువత, విద్యార్థులు బాగమై అమర పోలీసులకు నివాళి ఘటించాలన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగం పై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తాం, అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తాము, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు, అమరు పోలిసులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలి, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తాం, పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయని అన్నారు. సినిమా థియేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుందని ఎస్పి పేర్కొన్నారు.

తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు ఉంటాయి డ్రగ్స్ నివారణలో పోలీసు పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై ఆన్లైన్ నందు 500 వాక్యాల్లో పై వ్యాసం రాయాలి. ఈ వ్యాస రచన పోటీలో పాల్గొనవలసినదిగా కోరుతున్నాము. రెండు విభాగాల్లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు బహుమతి ప్రదానం చేస్తాము మరియు ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయటం జరుగుతుంది. జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. వ్యాసం పేజీ మీద రాసి జెపిజి లేదా పిడిఎఫ్ ఫార్మాట్లో %ఫ్ట్రజూం://టశీతీఎం.స్త్రశీవ/ఝబొూస2ఎష్ట్రచీతీవీజూవ3హూ లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు

పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్స్, రీసెంట్ ఫోటోలు, ఆర్టికల్ లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము. ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫొటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 23వ తేదీలోగా అందించాలి. వివరాలకు 7013923377 ను సంప్రదించవచ్చు. పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయి మొదటి విభాగంలో హొంగార్డు నుండి ఏఎస్ఐ వరకు పని ప్రదేశంలో లింగ వివక్షత అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుంది, రెండో విభాగము ఎస్సై ఆ పై స్థాయి అధికారి నేలస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం అన్నారు.

## హెచ్ఎంలకు పర్యవేక్షణ బాధ్యతలపై హర్షం: ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14 (సూర్య సేన) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను ఎఎఫ్ఎల్ హెచ్ఎం లకు అప్పగిస్తూ జీవో నెంబర్ 70ను విడుదల చేయడం హర్షనీయమని ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎఫ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం లు చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించినట్లు గుర్తు చేశారు. పర్యవేక్షణ బాధ్యతలను గత 20 సంవత్సరాలుగా అనుభవం కలిగిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ఎస్ జి టి లకు ఈ బాధ్యతలను అప్పగించడం అభినందనీయమన్నారు. వీరి పర్యవేక్షణలో విద్యార్థుల విద్యాభివృద్ధి తో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. జీవో నెంబర్ 70 అమలుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అందుకు సహకరించిన సంఘం రాష్ట్ర బాధ్యులకు మురళీధర్ గౌడ్, మురళిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎస్ అంజయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ నాఖాభంది....



సూర్యాపేట క్రైమ్, అక్టోబర్ 14 (సూర్య సేన) : ప్రజలకు మెరుగైన భద్రతా రక్షణ కల్పించడం లక్ష్యంగా, ఎఫెక్టివ్ పోలీస్ మరియు విజుబుల్ పోలీసింగ్ ఉద్దేశంలో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలను, సరిహద్దులను అష్టదిగ్బంధనం చేసి పోలీసు నాఖాభంది నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ తెలిపారు. ఈ నాఖాభంది ద్వారా అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయిరవాణా చేసే వారి కదలికలు, అంతర్రాష్ట్ర అంతర్ జిల్లా నేరస్తుల కదలికలు గుర్తించి నివారించడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎస్పి తెలిపినారు.

నాఖాభంది నిర్వహించి ప్రాంతాలు స్పాట్స్ :
? సూర్యాపేట రూరల్ –
– టేకుమట్ల ఖమ్మం హైవే వద్ద
– పెనపహడ్– మాచారం
? సూర్యాపేట టౌన్.
– కెసారం రోడ్డు పాత ఎస్పి ఆఫీస్.
– చివ్వేంల రోడ్ బీబిగుడెం.
? నాగారం సర్కిల్.
– తిరుమలగిరి – ఈదులవర్రే తండా.
– వెలిశాల.
– అర్వపల్లి జంక్షన్
? తుంగతుర్తి సర్కిల్.
– పసునూరు శివారు.
– మద్దిరాల – కుంటిపల్లి.
– నూతనకల్ – బిక్కుమల్ల.
? మునగాల సర్కిల్.
– కూడలి (కాకరవాయి)
– మామిల్లగూడెం
– సిరిపురం (నాయకినిగుడెం)
? కోదాడ రూరల్ సర్కిల్.
– అనంతగిరి – శాంతినగర్
– రామాపురం %ఇ% రోడ్డు
– దొండపాడు.
– పులిచింతల ప్రాజెక్ట్.
? కోదాడ టౌన్ సర్కిల్.
– హుజూర్నగర్ ఫ్లైఓవర్
– ఖమ్మం %శ% రోడ్.
? హుజూర్నగర్ సర్కిల్.
– వేపల సింగారం (మేల్లచెరువు రోడ్)
– మట్టపల్లి బ్రిడ్జి.
– చిల్లేపల్లి బ్రిడ్జి.
– జనపహడ్ దామరచర్ల రోడ్ (లేదా) శూన్యపాహడ్.

## ఐకేపీ(ఇందిరా క్రాంతి పథకం) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**- దిగుబడి అంచనా 4.30 లక్షల మెట్రిక్ టన్నులు**
**- జిల్లా వ్యాప్తంగా 336 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**
**- సన్నరకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్**
**- దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి కృషి ఫలితమే తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు శ్రీరాం సాగర్ జలాలు**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**


సూర్యాపేట రూరల్, అక్టోబర్ 14 (సూర్య సేన) : సూర్యాపేట మండలంలోని కాసరబాద గ్రామంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి లను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు. ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. గ్రేడ్–ఏ ధాన్యానికి రూ. 2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, ఏపీఎం మైసయ్య, సీసీ యాదగిరి, విజయభాను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పొలాగని సైదులు, సంకరమద్ది వెంకట్ రెడ్డి, సరిత, వసంత,యల్లమ్మ, షార్ద, నాగమ్మ,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు

గరిడేపల్లి ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పశువైద్యాధికారి డా. బి. రవి మంగళవారం తెలిపారు. మూడు నెలల వయస్సు దాటిన గేదె, గోజాతి పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం నేటి నుండి నెలరోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని నాలుగు పశువైద్య ఆసుపత్రుల సిబ్బందిని నాలుగు బృందాలుగా ఏర్పాటుచేసి ప్రతి గ్రామాన్ని సందర్శించి టీకాలు వేయనున్నామని తెలిపారు. రైతు సోదరులు తమ పశువులకు టీకాలు వేయించడంతో పాటు చెవిపోగు ద్వారా గుర్తింపు చేయించి పశువుల వివరాలను నమోదు చేయాలని పశువైద్యాధికారి విజ్ఞప్తి చేశారు. గాలికుంటు వ్యాధి రహితంగా మండలం కొనసాగేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి...



రంగారెడ్డి, అక్టోబర్ 14 (సూర్య సేన) : హైదరాబాద్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సిరిసిల్లకు చెందిన యువతి మరణించింది. సిరిసిల్ల సుభాష్ నగర్ కు చెందిన బండారి అశోక్ గీతా దంపతులకు ఇద్దరు కూతుళ్లు. చిన్న కూతురు బండారి మనోజ్ఞ (22) హైదరాబాదులో బీటెక్ చివరి సంవత్సరం చదువుతోంది. శనివారం వనస్థలిపురం లో స్నేహితులతో కలిసి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మనోవిజ్ఞాను ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ.. సోమవారం రాత్రి మృతి చెందింది.

## ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14 (సూర్య సేన) : జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తలపెట్టిన బందు పోస్టర్ కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావు విగ్రహం ముందు వాల్పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్ బీసీల హక్కు 42% రిజర్వేషన్లు రిజర్వేషన్లకై పోరాడి కొట్లాడు తెచ్చుకుందాం. బిసి రిజర్వేషన్స్ 50%సీలింగ్ వర్తించినపుడు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ కూడా చెల్లవు రద్దు చేయండి. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లలో ఓసి అయినటువంటి ముస్లింలు కూడా ఉన్నారు ఇది కూడా బిజెపి నాయకులు గమనించాలి బీసీ 42 శాతం రిజర్వేషన్లలో ముస్లిమ్స్ ఉన్నారని తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒకసారి ఆలోచించాలనీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు . బీసీ రిజర్వేషన్లు బీసీల బిక్ష కాదు బీసీల హక్కు అని అన్నారు అదేవిధంగా బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలో హైకోర్టులో ఇంప్లిమెంట్ పిటిషన్ కూడా వేయలేదు. కార్యక్రమంలో బీసీ ప్రజాప్రతినిధులు ,కవులు, కళాకారులు, విద్యార్థులు, మేధావులు ,వక్తలు ,ప్రజా సంఘాల , యువజన నాయకులు ప్రతి ఒక్కరు రాజకీయ పార్టీలకు అతీతంగా మన హక్కుల సాధనకై బందులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరాల సాయి. బీసీ యువజన సంఘం నాయకులు ఉప్పుల మధుసూదన్ యాదవ్ ,బీసీ విద్యార్థి సంఘం నాయకుడు బయ్యా రాజేష్ . అఖిలేష్ యాదవ్, నరేష్ ,గణేష్ . యశ్వంతు . గౌతమ్ వెంకన్న శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులూ సమిష్టిగా ఉండండి- సమస్యలపై పోరాడండి

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

తుంగతుర్తి ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని,



జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి వంగాల వెంకన్న ఆహ్వానం మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం తుంగతుర్తిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు,సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరు ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. సంఘం బాధ్యులెవరైనా సరే ఇష్టారాజ్యంగా



వ్యవహరిస్తూ,తప్పులు చేసి సంఘం పరువుతీస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుండగాని జమున, గుండ గాని రాము, ఇరుగు సైదులు, గుండ గాని రామకృష్ణ, ఎస్కే దస్తగిరి, అక్కినపల్లి రాములు, గుండ గాని క్రాంతి, బండి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండమరాజు రాజ్ మోహన్ సంతాప సభలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు



రంగారెడ్డి, అక్టోబర్ 14 (సూర్య సేన) : ఈరోజు వారి 12వ రోజు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని వారి మరణం బ్రాహ్మణ సంఘాలకు తీరనిలోటని వారితో తమకున్న అనుబంధాలను తలుచుకొని బాధాతత్వ హృదయంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బంధు వర్గం బ్రాహ్మణ సంఘం నాయకులు వారి మరణానికి ప్రగాఢ నివాళులు అర్పించారు. గుండమరాజు రాజు మోహన్ బ్రాహ్మణ సేవా తత్పరుడు అలాంటి వ్యక్తి మరణం మా బ్రాహ్మణ సంఘానికి తీరని లోటు అని అన్నారు వీరికి భార్య కుమారుడు ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకుల . రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, దేవులపల్లి వెంకట శేషగిరిరావు, అక్కినే పల్లి మధుసూదన్ రావు, రాజవెూహన్ సోదరులుగుండమరాజు కృష్ణమోహన్రావు,చంద్రమోహన్రావు, వెంకటరమణ రావు, కె సుధాకర్ రావు మాజీ సర్పంచ్ తదితర బ్రాహ్మణ బంధువులందరూ వారిని తల్చుకొని వారికి ఘన నివాళులు అర్పించారు.

## సంపాదకీయం

బుధవారం, అక్టోబర్ 15, 2025

# ఉగ్రవాదుల ఉచ్చులో పాకిస్తాన్

పొరుగు దేశం పాకిస్తాన్ ఇంటాబయటా పెను సమస్యలతో సతమతమవుతోంది. ఉగ్రవాదాన్ని ఎగదోసి, ఆ మంటల్లో చలికాచుకుందామనుకున్న దాయాదిని ఇప్పుడవే మంటలు చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వడం లేదు. ఒకవైపు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, దేశాన్ని ఎలా గట్టెక్కించాలో తెలియక పాక్ పాలకులు సతమతమవుతుంటే, ఉగ్రవాదం పెనుభూతమై కోరలు సాచి కబళించబూనడంతో దిక్కుతోచడం లేదు. గాజాలో పెచ్చుమీరుతున్న మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ వారం రోజుల క్రితం ప్రధాన రాజకీయ పార్టీలలో ఒకటైన తెహ్రీక్ -ఇ-లబ్బైక్ పాకిస్తాన్ కార్యకర్తలు ఇస్లామాబాద్, లాహోర్, కరాచీ వంటి ముఖ్య నగరాల్లో చేసిన ఆందోళనలు ఆ దేశంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంతగా క్షీణించిందో కళ్లకుకట్టాయి. ఆ అల్లర్లను అణచివేశామన్న సంతృప్తి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి ఒక్క రోజైనా మిగలకుండానే అఫ్గానిస్తాన్‌తో ఘర్షణలు పెచ్చుమీరాయి. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలకు ఊపిరులూది, ఇండియాపైకి ఎగదోసి వినోదం చూద్దామనుకున్న దాయాది దేశానికి తెహ్రీక్-ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) సీమాంతర ఉగ్రవాదం ఎలా ఉంటుందో రుచి చూపిస్తోంది. అఫ్గాన్ గడ్డపైనుంచి పాకిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ పాక్ ప్రభుత్వానికి కంటిమీద నిద్ర లేకుండా చేస్తోంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులో ఇటీవల జరిపిన దాడుల్లో సైనిక నష్టం జరగడంతో పాక్ భగ్గుమంది. టిటిపి ప్రధాన నేతలను మట్టుబెట్టే ఉద్దేశంతో కాబూల్ పై బాంబు దాడులకు తెగబడటంతో తాలిబాన్ ప్రభుత్వం ఎదురు దాడులు ప్రారంభించింది. ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత్ చేపట్టిన సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సిందూర్ ను తప్పుబట్టిన పాకిస్తాన్‌కు సీమాంతర ఉగ్రవాదం ఎంతటి ప్రమాద హేతువో ఇప్పుడు అర్థమవుతున్నట్లుంది. వాస్తవానికి అఫ్గానిస్తాన్ -పాకిస్తాన్ మధ్య సంబంధ బాంధవ్యాలు మొదటినుంచీ అంతంతమాత్రమే. ఇరుదేశాలనూ విభజిస్తున్న డ్యూరాండ్ రేఖను తాము గుర్తించబోమంటూ అఫ్గాన్ మొదటినుంచీ తెగేసి చెబుతూ వస్తోంది. తాలిబాన్ల చేతికి పగ్గాలు వచ్చాక ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. దీనికి ప్రధాన కారణం తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ సంస్థే. 2007లో ఏర్పడిన ఈ సంస్థ షియా వ్యతిరేక ఉద్యమాన్ని నెత్తికెత్తుకుని, ఆత్మాహుతి బాంబుదాడులకు పాల్పడటంతో అనతికాలంలోనే నిషేధానికి గురైంది. అఫ్గానిస్తాన్‌లో అమెరికా ఆక్రమణలకు మద్దతు పలికిందన్న కారణంగా పాకిస్తాన్ పై టిటిపి కక్ష గట్టింది. ఇమ్రాన్ ఖాన్ ప్రధానిగా ఉన్నప్పుడు టిటిపిని దారికి తెచ్చేందుకు తాలిబాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కానీ, ఏ ఒప్పందమూ కుదరకముందే ఆయన జైలుపాలయ్యారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ప్రధాని షెహబాజ్ ప్రభుత్వాన్ని కుప్పకూల్చడమే లక్ష్యంగా టిటిపి మరింతగా పేట్రేగిపోతోంది. గత ఎనిమిది నెలల్లో టిటిపి 2414 మంది పాక్ పౌరులను హతమార్చినట్లు పాకిస్తాన్‌కు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ సంస్థ అధ్యయనంలో తేలింది. తాజాగా టిటిపి పాక్ సైనికులను లక్ష్యం చేసుకోవడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. అఫ్గాన్-, పాక్ రాజకీయ సంక్షోభంపై ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించినా, మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్‌తో సన్నిహిత సంబంధాలను ఆశిస్తున్న చైనా మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడనే విధంగా పాక్ తో వైరం అఫ్గానిస్తాన్‌ను భారత్‌కు దగ్గర చేసింది. ఆ దేశ విదేశాంగ మంత్రి భారత్‌లో పర్యటిస్తున్నప్పుడే పాక్- అఫ్గాన్‌ల మధ్య ఘర్షణలు తలెత్తడం కాకతాళీయమే అయినా, భారత్ కు ఈ పరిణామం కలిసివచ్చే అంశమే. ఇరుగుపొరుగు దేశాలతో భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్న నేపథ్యంలో అఫ్గాన్ దగ్గర కావడం ఒకింత హర్షించదగిన పరిణామం. అఫ్గాన్‌లో తాలిబాన్ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించకపోయినా, పూర్తిగా ఆ దేశంతో దౌత్య సంబంధాలను తెంచుకోలేదు. తాజాగా అఫ్గాన్ విదేశాంగ మంత్రి పర్యటనతో సంబంధాలు మళ్లీ బలోపేతం కానున్నాయి. కాబూల్‌లో నాలుగేళ్ల క్రితం మూసివేసిన దౌత్య కార్యాలయాన్ని మళ్లీ తెరిచేందుకు భారత్ అంగీకరించడం ఒక శుభపరిణామం. అఫ్గానిస్తాన్ పునర్నిర్మాణంలో భారత్ ఇప్పటికీ తన వంతు పాత్ర పోషిస్తోంది. తాజా బడ్జెట్ లోనూ 25 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పాకిస్తాన్‌ను కట్టడి చేసేందుకు అఫ్గాన్‌తో స్నేహం వెదకబోయిన తీగ కాలికి తగిలిన చందంగా ఉపయోగపడుతుందని ఆశిద్దాం.

సూర్యసేన

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్స్ మరియు వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

# ఈశాన్యంలో రగులుతున్న విద్వేషాగ్నులు

ఎన్‌సిఆర్‌బి నివేదిక ఓ ఏడాది ఆలస్యంగా వెలు గులోకి రావడం, డేటా, సేకరణ, సర్వేలు, జనాభా లెక్కలలో వెనుకబాటుతనాన్ని ప్రతిబింబిస్తోంది. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి సకాలంలో డేటా చాలా ముఖ్యం. ఈ ప్రాంత భద్రతా వాతావరణం అస్థిరంగా ఉంది. తిరుగుబాటు జ్ఞాపకాలు, జాతిపరమైన లోపాలు, మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా వివరాలు నిరంతరం మారుతూ ఉంటాయి. తాజా లెక్కలు తెలిస్తే, అసలు నిజం తెలుస్తుంది. ఈ ప్రాంతంలో పోలీసు సిబ్బంది కొరత, శిక్షణ లేకపోవడం పెద్దలోపం. 2023లో మణిపూర్‌లో వైఫల్యాలు రాజకీయ, మతపరమైన ఒత్తిడిలో చట్టం అమలు ఎంత దారుణంగా విఫలమవుతుందో తేటతెల్లం చేస్తుంది.

ఈ మధ్య విడుదలైన నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక 2023 మన దేశంలో అంతర్గత భద్రత, సామాజిక ప్రభావాలను తేటతెల్లం చేస్తోంది. గణాంకాలను పరిశీలించేటప్పుడు కాస్తజాగ్రత్త తప్పదు. రాష్ట్రాలలో విభిన్నమైన పరిస్థితుల నేపథ్యంలో రిజిస్టర్ అయ్యే కేసులు, రిపోర్ట్ అయ్యే కేసులలో తేడా ఉంటుంది. విస్తృత జాతీయ ధోరణులు విధానపరంగా తక్షణం తీసుకోవల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నాయి. సైబర్ నేరాల పెరుగుదల, షెడ్యూల్డ్ తెగలవారిపై తీవ్రంగా పేరిగిన నేరాలు, మహిళలు, చిన్నపిల్లలపై నేరాల ప్రభావం ఈ నివేదికలో సుస్పష్టమయ్యాయి. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి ఈ నేరాలు భిన్నంగా ఉన్నాయి. జాతిపరమైన హింసాకాండ, డిజిటల్ విస్తరణతో పెరిగిన సైబర్ నేరాలు, నేరాలను అరికట్టడంలో సంస్థాగత బలహీనతలు ఈ ప్రాంతాన్ని సాంప్రదాయ, కొత్తనేరాల కేంద్రాలుగామార్చాయి. మణిపూర్‌లో జాతుల పరమైన హింస, అసోంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, అనేక రాష్ట్రాలలో మహిళలు, పిల్లలపై పెరుగుతున్న నేరాలు మొత్తంమీద ఈ సమాజాలను, పాలనా యంత్రాంగాలను తీవ్ర వత్తిడికి గురిచేస్తున్నాయి.

2023లో భారతదేశం అంతటా షెడ్యూల్డ్ తెగల (ఎస్‌టిలు)పై నేరాలు 28.8 శాతం పెరిగాయని ఎన్‌సిఆర్‌బి నివేదిక స్పష్టం చేసింది. ఇదేదో ప్రమాదవశాత్తూ పెరిగినది కాదు. ఇది ఓ ప్రాంతంలో తిరుగుబాటుకు అద్దం పడుతోంది. ముఖ్యంగా మణిపూర్‌లో ఎస్‌టిలపై నమోదైన నేరాలు 2022లో ఒకటి ఉంటే, 2023 లో 3,399 నేరాలకు పెరిగాయి. ఈ అసాధారణ పెరుగుదలకు కారణం 2023 మే నుంచి మణిపూర్ రాష్ట్రాన్ని అతలాకుతలంచేసి జాతిపరమైన హింసగా చెప్పవచ్చు. మణిపూర్ సంక్షోభం వేలాదిమందిని నిరాశ్రయులను చేసింది. గిరిజన గృహాలు, సంస్థలు విధ్వంసానికి దారితీసింది. శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయి. పాలకుల అసమర్థతను బహిర్గతం చేసింది. మణిపూర్‌లో హింసను తరచుగా జాతి ఘర్షణగా చిత్రీకరించినా అక్కడ హత్యలు, దాడులు గృహ దహనాలు, లైంగిక నేరాలు, ఆస్తుల దోపిడీ వంటి దారుణమైన నేరాలు జరిగాయి. గిరిజన జనాభాను తీవ్రంగా ఇబ్బందుల పాలు చేశాయని ఎన్‌సిఆర్‌బి డేటా స్పష్టం చేస్తోంది. ఈ గణాంకాలు అక్కడి ప్రజల బాధలకు కొలమానాలు, అసమర్థ పాలకుల పనితీరుకు నిదర్శనాలు.

మణిపూర్‌తో పాటు మధ్యప్రదేశ్ , రాజస్థాన్‌లోనూ గిరిజనులపై అధికంగా నేరాలు జరిగినట్లు నమోదైంది. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని గిరిజనులపై జరిగిన దాడులకు, ఈశాన్యప్రాంతంలో దాడులకు తేడా ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో గిరిజనులు మెజారిటీ సంఖ్యలో ఉన్నారు. అందువల్ల ఇక్కడి గిరిజనులపై నేరాలు స్వల్ప సంఘటనలు కావు, బహుళ జాతులలో తీవ్ర ఉద్రిక్తతలకు సంకేతం. రాజకీయాలను, వనరులకు సంబంధించిన ఘర్షణలను తీవ్రతరం చేస్తాయి. అసోం, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో గిరిజనుల గుర్తింపు రాజకీయాలు, భూమి పరులపాలు చేయడం, వలసల వంటి ప్రశ్నలతో ముడిపడి ఉంది. అందువల్ల ఎన్‌సిఆర్‌బి డేటాను శాంతిభద్రతల సమస్యలుగా కాక, పాలనాపరమైన, విధానపరమైన నిర్లక్ష్యానికి సంకేతంగా చూడాలి. స్పష్టమైన రక్షణాపరమైన యంత్రాంగం లేకపోవడం, సామాజికపరమైన హింసపై నెమ్మదిగా స్పందించడం వల్ల గిరిజనుల ఉనికికి ముప్పు ఏర్పడింది. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఎన్‌సిఆర్‌బి డేటా ప్రకారం 2023 లో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు 31.2 శాతం పెరిగిపోయాయి. దేశంలో డిజిటల్ పోలీసింగ్ మౌలిక సదుపాయాల కొరత ఇందుకు ప్రధాన కారణం. సైబర్ నేరాల స్థాయిని ఈ డేటా పూర్తిగా ప్రతిబింబించడం లేదు. ఈశాన్య భారతంలో ఈ మధ్య విపరీతంగా విస్తరించిన ఇంటర్‌నెట్ వ్యాప్తి, సైబర్ నేరాలను అరికట్టే చట్టపరమైన సంస్థలకు పెను సవాల్‌గా మారాయి. డిజిటల్ ఇండియా ప్రచారం, స్మార్ట్ ఫోన్లు, డిజిటల్ చెల్లింపు వ్యవస్థల విస్తరణ కొత్త సమస్యలను సృష్టించింది. అసోం, మేఘాలయ, నాగాలాండ్‌లలో ఆర్థిక మోసాలు, ఫిషింగ్ మోసాలు, ఆన్‌లైన్ ఉద్యోగాల రాకెట్లు, సోషల్ మీడియా దుర్వినియోగంవల్ల లైంగికపరమైన నేరాలు పెరిగిపోయాయని పోలీసు నివేదికలు చెబుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలలో సైబర్ నేరాలు అరికట్టడంలో శిక్షణ పొందిన సిబ్బంది, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల కొరత తీవ్రంగా ఉంది. సైబర్ నేరాలు సర్వవ్యాప్తి అవుతున్నాయని ఎన్‌సిఆర్‌బి హెచ్చరిక ఇక్కడ గుర్తు చేసుకోవాలి. సాధారణ నేరాలపై దృష్టి పెట్టే పోలీసు వ్యవస్థలు, ఆన్‌లైన్ మోసం, వేధింపులు వంటి నేరాల పరిష్కారంలో ఇబ్బందిపడుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలలో సైబర్‌నేరాలపట్ల అవగాహన పెంచేందుకు ప్రచారం, డిజిటల్ అక్షరాస్యత, పాఠశాల స్థాయిలో సైబర్ నేరాల పట్ల భద్రత బోధించే విద్య తక్కువగా ఉన్నాయి. డిజిటల్ విస్తరణ వేగానికి, డిజిటల్‌పరమైన నేరాలను అరికట్టే యంత్రాంగానికి మధ్య పొంతన లేదు. నేరాలను అరికట్టే యంత్రాంగం కన్నా ఎన్నో రెట్ల వేగంతో నేరస్థులు దోపిడీ చేసేస్తున్నారు.

2023లో పిల్లలపై నేరాలు 9.2 శాతం పెరిగాయని, దేశవ్యాప్తంగా 1,77,335 కేసులు నమోదయ్యాయని ఎన్‌సిఆర్‌బి నివేదిక హెచ్చరిస్తోంది. 96 శాతం కేసులలో నేరస్థులు బాధితులకు బాగా పరిచయమున్నవారు. పిల్లలపై అత్యాచారాలు ఎక్కువగా ఇళ్లు, పాఠశాలల పొరుగునే ఉన్న ప్రాంతాలలో జరుగుతున్నాయని చెబుతోంది. ఈశాన్య రాష్ట్రాలలోనూ ఈ నేరాలు ఎక్కువే. చట్టపరంగా నిషేధం ఉన్నా, అసోంలో బాల్యవివాహాలు, పిల్లల లైంగిక వేధింపుల రేటు దేశంలోనే అత్యధికం. లైంగిక నేరాలనుంచి పిల్లల రక్షణ చట్టం (పోస్కో) ముఖ్యంగా టీనేజ్‌లో పరస్పర అంగీకారంతో కూడిన సంబంధాల విషయంలో దుర్వినియోగం చర్చలకు దారితీసింది. ఈ నేరాల విషయంలో పిల్లలకు, పెద్దలకూ కూడా అవగాహన పెంచాల్సిన తక్షణ ఆవశ్యకతను ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. ఇక్కడి సామాజిక కట్టుబాట్ల కారణంగా బాధితులు బయటకు చెప్పుకోలేని పరిస్థితి. మహిళలపై నేరాలు జాతీయ స్థాయిలో 0.4 శాతం అంటే స్వల్పంగా పెరిగాయి. వరకట్నాలకు సంబంధించిన మరణాలు మాత్రం 14.9 శాతం పెరిగాయి. హిందీ మాట్లాడే రాష్ట్రాలతో పోలిస్తే, ఇక్కడ వరకట్నాలు తక్కువే. కానీ, మహిళలపై హింస, గృహ హింస, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అక్రమ రవాణా తీవ్రస్థాయిలోనే ఉంది. మానవ అక్రమ రవాణా కేసులు నమోదైన రాష్ట్రాలలో దేశంలోనే అసోం ఒకటి. మహిళలు, మైనర్ల శ్రమదోపిడీ, లైంగిక దోపిడీ కోసం రాష్ట్ర, జాతీయ సరిహద్దులను దాటి మానవ రవాణా చేస్తున్నారు.

ఎన్‌సిఆర్‌బి నివేదిక ఓ ఏడాది ఆలస్యంగా వెలుగులోకి రావడం, డేటా,




సేకరణ, సర్వేలు, జనాభా లెక్కలలో వెనుకబాటుతనాన్ని ప్రతిబింబిస్తోంది. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి సకాలంలో డేటా చాలా ముఖ్యం. ఈ ప్రాంత భద్రతా వాతావరణం అస్థిరంగా ఉంది. తిరుగుబాటు జ్ఞాపకాలు, జాతిపరమైన లోపాలు, మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా వివరాలు నిరంతరం మారుతూ ఉంటాయి. తాజా లెక్కలు తెలిస్తే, అసలు నిజం తెలుస్తుంది. ఈ ప్రాంతంలో పోలీసు సిబ్బంది కొరత, శిక్షణ లేకపోవడం పెద్దలోపం. 2023లో మణిపూర్‌లో వైఫల్యాలు రాజకీయ, మతపరమైన ఒత్తిడిలో చట్టం అమలు ఎంత దారుణంగా విఫలమవుతుందో తేటతెల్లం చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర సంస్థలు ఏజెన్సీల మధ్య సమన్వయం లేకపోవడం వ్యవస్థను మరింత బలహీనపరుస్తోంది. సరిహద్దు నేరాలు ఈశాన్య భారతం, బంగ్లాదేశ్, మయన్మార్ అంతటా నెట్‌వర్క్ కలిగిన నేరస్థులకు కళ్లెం వేసేందుకు పటిష్టమైన నిఘా అవసరం. విదేశీ సర్వర్‌ల ద్వారా సాగే సైబర్ నేరాలను అరికట్టేందుకు, సిఇఆర్‌టి -ఇన్, సిబిఐకు చెందిన సైబర్ యూనిట్ వంటి జాతీయ సంస్థల సహకారం ఎంతైనా అవసరం.

ఈశాన్య రాష్ట్రాల దృక్కోణం నుంచి ఎన్‌సిఆర్‌బి 2023 నివేదికను పరిశీలిస్తే మూడు సందేశాలు అందుతాయి. 1. పాలనాపరమైన వైఫల్యం దుర్బలత్వాన్ని పెంచుతుంది. జాతి ఘర్షణలను రాజకీయంగా, పాలనాపరంగా పరిష్కరించకపోతే, నేరపూరిత విపత్తులుగా మారతాయని మణిపూర్ హింస స్పష్టం చేస్తుంది. ముందుగానే ఘర్షణలను పరిష్కరించడం, సమాజ పరంగా సంభాషణలు జరపడం, తటస్థ పోలీసింగ్‌తో కూడిన యంత్రాంగం నిర్మాణం అవసరం. 2. డిజిటల్ నేరాలకు కళ్లెం వేసేందుకు డిజిటల్ పాలనా యంత్రాంగం అవసరం. సాధారణ పోలీసులు వాటిని అరికట్టలేరు. ఈశాన్య రాష్ట్రాలలో సైబర్ ల్యాబ్‌లు, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలు, సైబర్ అవగాహనకోసం ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యాలలో పెట్టుబడి పెట్టాలి. స్కూళ్లు, కాలేజీల్లో పాఠ్యాంశాల్లో డిజిటల్ విజ్ఞానం చేర్చి, విద్యార్థులలో సైబర్ నేరాల వైపు పోకుండా అవగాహన పెంచాలి. 3. పేద, బలహీన వర్గాలను రక్షించేందుకు చట్టపరమైన సంస్కరణలతోపాటు, సామాజిక సంస్కరణలు కూడా అవసరం. పోస్కో, వరకట్న నిషేధ చట్టం వంటి వాటిని సున్నితంగా అమలు చేయాలి. ఎన్‌సిఆర్‌బి 2023 డేటా కేవలం లెక్కలు అని కొట్టి పారేయకూడదు. అది అభివృద్ధి చెందుతున్న సమాజం ఆందోళనలకు అద్దం. ప్రభుత్వాలు, చట్టం అమలు చేసే సంస్థలు, పౌరసమాజం ముందున్న సవాల్ ఏమిటంటే, ఈ లెక్కలను పరిమితి చేసి, భద్రత, న్యాయబద్ధమైన విధానాన్ని అనుసరించడం. ఎన్‌సిఆర్‌బి నివేదిక నేరాల గురించి కన్నా పాలనా సంక్షోభం గురించి ఎక్కువ చర్చించింది. ఈశాన్య భారతంలో ఉన్నంత పాలనా పరమైన సంక్షోభం భారతదేశంలో ఎక్కడా కన్పించదు. ఈ సంక్షోభాన్ని, సమస్యను తక్షణం పరిష్కరించడం ఎంతైనా అవసరం.

# కల్తీ మద్యప్రవాహం ఆగేనా?

తెలంగాణలో అక్రమమార్గంలో రవాణా అవుతున్న కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ సత్ఫలితాలు సాధించేనా... తెలంగాణ ఖజానాకు ఆదాయం తెచ్చిపెట్టే రెవెన్యూ వనరుల్లో అబ్కారి శాఖ చెప్పుకోదగ్గ రెవెన్యూ సమకూర్చుతూ పెద్దన్న జిఎస్‌టి రెవెన్యూకు తోడుగా ఉందనే చెప్పుకోవచ్చు. గత పది సంవత్సరాలుగా ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని సాక్షాత్తు ఆ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెవెన్యూ అంచనాల ప్రకారం ఎక్సైజ్ ఆదాయం 2025-26 సంవత్సరానికి గాను రూ. 54,193 కోట్లుగా నిర్ధారించి ఆ దిశగా ప్రభుత్వం, ఆ శాఖ యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. అయితే అనుకున్నట్లుగా కాకుండ ఆగస్టు 2025 నాటికి మొత్తం అనుకున్న టార్గెట్‌కు 28.09 శాతం మాత్రమే సాధించినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ఎక్సైజ్ చట్టం 1968 ప్రొహిబిషన్ చట్టం 1995 ప్రకారం ప్రభుత్వం రెవెన్యూ కంటే ప్రజల్లో మద్యం వల్ల కలిగే దుష్ప్రభావాలపై, నాటుసారా వల్ల కలిగే ఆరోగ్య సమస్యపై, వాటి ప్రభావం నుంచి తాగుడుకు బానిసైనవారికి డిఆడిక్షన్ సెంటర్లపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించేందుకు సమీక్ష సమావేశంలో అబ్కారి మంత్రి తెలిపారు. అబ్కారి భవన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని, ఎట్టి పరిస్థితుల్లోను కల్తీ మద్యం గ్రామాల్లో ప్రవేశించకుండ కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఎక్సైజ్ కమిషనర్ చేకూరి హరికిరణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజివీ, ఇతర ఉన్నతాధికారులతో రివ్యూ చేస్తూ అసలు మద్యాన్ని మరిపించేలా ఊడలా పాకుతున్న కల్తీ మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్కుపాదంతో అణచివేయాలని గట్టిగ కోరారు. ఇదే కాకుండా ఎక్సైజ్ డ్యూటీ చెల్లించని ఎన్‌డిపిఎల్ మద్యం రాష్ట్ర సరిహద్దు జిల్లాల నుంచి విచ్చలవిడిగా పారుతుండడం తెలంగాణ ఖజానాను కలవరపరుస్తోంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తూ, అవసరమైతే అబ్కారి ఉద్యోగులకు రివాల్వర్‌లూ అందచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఖాళీ మద్యం సీసాల్లో ఖరీదైనా బ్రాండ్లుగా మరిపిస్తూ, నకిలీ మద్యాన్ని అంటగట్టే ముఠాలు బార్లకు, మద్యం దుకాణాలకు, బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ ముఠాలు హైదరాబాద్‌లో



స్థావరాలు ఏర్పాటు చేసుకొని, ఇతర రాష్ట్రాల మద్యంతోపాటు కల్తీ మద్యాన్ని కూడా సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా దోచుకుంటున్నాయి. నకిలీ మద్యం ముఠాల ఆగడాలను కట్టడి చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గణనీయంగా కృషి చేస్తోందని చెప్పవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, సింథటిక్ డ్రగ్స్ సరఫరాను కట్టడి చేయడంతోపాటు వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. నల్లబెల్లం తయారీ, అమ్మకంపై నిషేధించాలని, పట్టుకున్న నల్లబెల్లాన్ని సేంద్రియా ఎరువుల కోసం రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం. అంతేకాకుండా నిషేధిత డ్రగ్స్ తయారీపై గట్టి నిఘా ఉంచి నాచారం, చర్లపల్లి వంటి పారిశ్రామికవాడల్లోనూ ఎప్పటికప్పుడు కనిపెట్టి ఉండాలని, అధికారులను అప్రమత్తంగా ఉంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలనుంచి ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్రనుంచి రెక్టిఫయిడ్ స్పిరిట్‌ను అక్రమ రవాణా కాకుండా నియంత్రించాలని, నిఘా విభాగం పటిష్టం చేయాలని నిశ్చయించింది. అంతే కాకుండా ఎన్‌డిపిఎల్ మద్యం అక్రమంగా గోవా, హర్యానా, గుర్గాన్, కోల్ కత్తా, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఇక్కడికి తరలించకుండా చెక్ పోస్టులను పటిష్టపరిచారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఎన్‌డిపిఎల్‌ను కంట్రోల్ చేస్తున్నాయి. కానీ ఆదిలాబాద్ జిల్లాలో ప్రముఖంగా వడ్డెర బస్తీ, సుందరయ్య నగర్, ఖురషీద్ నగర్‌లో దేశిదారు అక్రమంగా తరలించే వారిని అబ్కారి అధికారులు అరెస్ట్ చేస్తున్నా ఆగడాలు ఆగడం లేదు. మహారాష్ట్ర నుంచి వచ్చే దేశిదారు పలు రుచుల్లో లభిస్తుండటంతో స్థానికులు అలవాటుపడి బానిసలుగా మారి దానికే అలవాటుపడ్డారు. ఈ దేశిదారు రాష్ట్ర ఆదాయానికి గణనీయంగా గండికొడు తుంది. ఇటీవలి దసరా ఉత్సవాలను ఆసరా చేసుకుని దేశిదారు అక్రమంగా తెలంగాణ జిల్లాల్లోకి ప్రవహిస్తున్నా అబ్కారి అధికారులు అడ్డుకట్టవేయలేక పోతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న తూ తూ మంత్రంగా విధులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని పెంగంగా పరీవాహక ప్రాంతాల గ్రామాల నుంచి దేశిదారు ఏరులై పారుతున్నది. ముఖ్యంగా భీంపూర్ మండలంలోని కరంజి, జైనథ్ మండలంలోని ఆనందపూర్, పెండల్వడ, కౌటా, పిప్పల్‌వాడ, సాంగిడి గ్రామాల వారు పెంగంగా నుంచి దేశిదారును అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రివేళ నది దాటిస్తూ ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవహించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న దేశిదారును అబ్కారి అధికారులు అప్రమత్తంగా ఉండి అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆరెంజ్, మ్యాంగో, సోంఫ్ ఫ్లేవర్లతో లభించే దేశిదారుకు తెలంగాణ ప్రజలు బానిసలై ధనప్రాణాలు కోల్పోకముందే అబ్కారి అధికారులు మేల్కొవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# మేళ్ళచెరువులో రాహు, కేతు గ్రహపూజలు ఘనంగా



మేళ్లచెరువు ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : మేళ్ళచెరువు మండల కేంద్రములోని ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం ప్రాతఃకాల పూజలు, నీరాజన, మంత్రపుష్పాలు నిర్వహించగా భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 వరకు గల రాహు కాలములో రాహు%-%కేతు గ్రహాలకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేళ్ల శంభిరెడ్డి, అర్చకులు కొంకపాక ధనుంజయ శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# 19న స్కాలర్ షిప్ టెస్ట్

కోదాడ ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్యసేన) : శ్రీనిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కాలర్ షిప్ టెస్ట్ ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు వడ్డే రాజేష్ చౌదరి, మనోహర్ రెడ్డి, వేణుగోపాల్ రావు, మైనం రామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోదాడ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ కాలేజ్ క్యాంపస్ లో ఈ స్కాలర్ షిప్ టెస్ట్ జరగనుందని వారు తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు హాజరవాలనుకునే విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకోవడానికి 9515600346, 9515600348, 8500353179 నంబర్లలో సంప్రదించవచ్చని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.

# గాజా-ఇజ్రాయెల్ యుద్ధ జ్వాలలు ఆరిపోవడం విశేషం ... శీతల రోషపతి



**– శాంతి కపోతం ఎగరడం ప్రపంచానికి ఆశాకిరణం**

హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : ఆసియా ఖండంలోని ఇజ్రాయెల్%-%గాజా ప్రాంతంలో యుద్ధ జ్వాలలు ఆరిపోవడం, శాంతి పునరుద్ధరణ జరగడం విశేషమని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అభినందించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, "గత రెండు సంవత్సరాలుగా ఆ దేశ ప్రజలు ప్రాణభయంతో, కంటికి నిద్రలేకుండా జీవిస్తున్నారు. అలాంటి సమయంలో ప్రపంచ నేతల చరిత్రాత్మక శాంతి ఒప్పందం ద్వారా పవిత్ర భూమిలో శాంతి కపోతం ఎగరడం ప్రపంచానికి ఆశాకిరణం" అని పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన నేతల్లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ముందుగా సంతకం చేయడం విశేషమని తెలిపారు. "ట్రంప్ చేసిన కొన్ని చర్యలు విమర్శలకు గురైనా, ఈ ఒప్పందం విషయంలో ఆయన పాత్ర ప్రశంసనీయమైంది," అని రోషపతి అభిప్రాయపడ్డారు. ఈజిప్ట్‌లోని శర్మ ఎల్ షేక్ నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతదేశం సహా అనేక దేశాల అగ్రనేతలు పాల్గొని చరిత్రాత్మక ఒప్పందానికి మద్దతు తెలిపారు. "గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల వంటి అంశాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణంలో ఉన్న దేశాలు కూడా ఈ ఉదాహరణను అనుసరించాలని కోరుతున్నాను" అని రోషపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాము, రాజేష్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి



**– ఇండోర్ స్టేడియంలో అత్యాధునిక లైటింగ్ సిస్టం ప్రారంభం**

కోదాడ ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్యసేన) : క్రీడల్లో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఏటుకూరి రామారావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో గల ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల కొరకు ఆధునిక టెక్నాలజీతో సొసైటీ నిధులు మూడున్నర లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా కోదాడలో తాము దాతల సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు ఎంతగానో కృషి చేశామని క్రీడాకారులు ఇట్టి స్టేడియంలో శిక్షణ పొంది క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, బీసీ మెంబర్స్ సురేష్ రెడ్డి, శ్రీధర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం

**– శ్రీరామ్ సాగర్ రెండవ దశకు మాజీ పార్లమెంటు సభ్యులు, కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి**

**– మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఇతర దేనికి పెట్టిన మాకు అభ్యంతరం లేదు**

**– సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

సూర్యాపేట, అక్టోబర్ 14 (సూర్య సేన) : శ్రీరామ్ సాగర్ రెండవ దశ కు మాజీ పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని, మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఇతర దేనికి పెట్టిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయని, ఆ పోరాటంలో మిర్యాలగూడ మాజీ పార్లమెంటు సభ్యుడిగా కమ్యూనిస్టు నాయకుడుగా ఉన్న భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రాజెక్టు సాధన కోసం విశేష కృషి చేశారని అన్నారు. అధికారం ఉన్నదని నెపంతో కమ్యూనిస్టుల పోరాటాన్ని భీమ్ రెడ్డి నరసింహారెడ్డి త్యాగాన్ని విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఆలోచన గుర్తించకుండా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండ ఏకపక్షంగా శ్రీరామ్ సాగర్ రెండవ దశకు మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం, వామపక్షాలు దశాబ్దాలుగా పోరాటం చేశాయన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు పై పోరాడి ఒప్పించి మెప్పించి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించారని అన్నారు. తాను చనిపోయేంతవరకు గోదావరి జలాలు తాగుతానని పదే పదే బిఎన్ చెప్పేవాడన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పార్లమెంటులో, బయట అనేక ప్రజా పోరాటాలు దశాబ్దాల పాటు నిర్వహించామన్నారు. ఆ ప్రాజెక్టు సాధన కోసం భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లు వెంకట్ నరసింహారెడ్డి ఎన్నో దశాబ్దాలుగా పోరాటం చేయడం మూలంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టు ద్వారా తుంగతుర్తి,సూర్యాపేట ప్రాంతాలకు నీరు అందించాలని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఈ ప్రాంతం సస్యశ్యామలమై రైతులు సంతోషంతో వ్యవసాయాన్ని చేసుకుంటున్నారనిఅన్నారు. స్వర్గీయ భీమిరెడ్డి



నరసింహారెడ్డి తాను ఎంపీగా ఉన్న సందర్భంలో అనేకసార్లు పార్లమెంటులో తన వాయిస్ ని వినిపించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని దానికి నాయకత్వం వహించిన భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణం చేయాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెడతామని చెప్పి మోసం చేసిందన్నారు. గతంలో బి ఎన్ వర్ధంతి సందర్భంగా వివిధ వేదికలపై మాజీ మంత్రి జానారెడ్డి, ఇతర కాంగ్రెస్ పెద్దలు సైతం భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు పెడతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇటీవల తుంగతుర్తి లో జరిగిన మాజీ మంత్రివర్యులురామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలనడం దురదృష్టకరమని విమర్శించారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును జిల్లాలో దేనికి పెట్టిన తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అలా కాకుండా ఎంతో పోరాట చరిత్ర కలిగిన శ్రీరాంసాగర్ రెండవ దశకు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడాన్ని జిల్లా ప్రజానికం వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయమై పునర్ ఆలోచన చేసి ఇతర దేనికైనా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడితే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, జె.నరసింహారావు, మద్దెల జ్యోతి, ప్రజా సంఘాల నాయకులు ఎం రాంబాబు, మడ్డిఅంజిబాబు, షేక్ జహంగీర్, చిన్నపంగా నరసయ్య, కాసాని కిషోర్, ఉప్పుల రమేష్ పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ మరియు గిరిజన కులాల రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ...




గరిడేపల్లి ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : కృషి విజ్ఞాన కేంద్రం,- గడ్డిపల్లి లో మంగళవారం అటారీ (%ూూూ=×%) – హైదరాబాద్, వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ మరియు గిరిజన కులాల ఉప ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ మరియు గిరిజన కులాలకు చెందిన రైతులకు వేరుశనగ మరియు కూరగాయల పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చినట్లు కేవీకే, గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ ఇంచార్జి . డి .నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రైతులు రసాయనాలపై పెట్టే పెట్టుబడిని తగ్గించి నాణ్యమైన దిగుబడులను పొందాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కీలక ఉత్పత్తులైన మిరప, టమాటా, వంగ నారు, సోలార్ లైట్ ట్రాప్, జిగురు అట్టలు, వేపనూనె మరియు పిపిఈ కిట్లు షెడ్యూల్డ్ మరియు గిరిజన కులాల రైతులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సీ. హెచ్. నరేష్, మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పంటలో ఆశించిన నల్ల తామర పురుగు వలన రైతులకు తీవ్ర జరుగుతుంది. కావున రైతులు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న విషయాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా వాటిని నివారించుకోవచ్చని తెలియచేశారు మరియు మిరప పంటలో వంగడాల యొక్క లక్షణాల గురించి వివరించారు. అలాగే కెవికె, సస్యరక్షణ శాస్త్రవేత్త, డి.ఆదర్శ్ మాట్లాడుతూ మిరప పంటలు ఉపయోగించవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను ఎలా ఉపయోగించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, పి అక్షిత్ సాయి మరియు 20 మంది షెడ్యూల్డ్ మరియు గిరిజన రైతులు పాల్గొన్నారు.



# బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి

**– బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు పిలుపులి**

సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోవడంతో పాటు హైకోర్టు కూడా స్థానిక సంస్థల పట్ల రిజర్వేషన్ పై స్టే విధించడానికి నిరసిస్తూ ఈనెల 15 వ తేదీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల,, నియోజకవర్గ,,జిల్లా కేంద్రాల్లో జరిగే



నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరిత వైఖరి అవలంబిస్తుందని,, తెలంగాణ శాసనసభలో ఆరు నెలల క్రితమే స్థానిక సంస్థలు...విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే ఇంత కాలమైనా బిల్లు ఆమోదించకుండా పెండింగ్లో పెట్టి బీసీలను దగా చేస్తున్న బీజేపీ నిరంకుశ వైఖరి ని బిసి జాతి గ్రహించాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత హైకోర్టు జోక్యం చేసుకొని బీసీ రిజర్వేషన్ పై స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనాలని, అలాగే బీసీల పట్ల వ్యతిరేక వైఖరితో కోర్టులో వ్యాజ్యం వేసిన వాపస్ తీసుకొని బీసీలకు సహకరించాలని ఆయన కోరారు.

# జీవితాన్ని కాపాడే సీపీఆర్ అవగాహన లింగగిరి కేంద్రంలో కార్యక్రమం



హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య సిబ్బందికి సీ.పీ.ఆర్. (హృదయ–శ్వాస పునరుద్ధరణ) పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ, గుండె లేదా శ్వాస ఆగిపోయిన వ్యక్తికి తక్షణ ప్రాణరక్షణ చర్యగా సీ.పీ.ఆర్ అత్యంత కీలకమని తెలిపారు. గుండె దడ ఆగిన క్షణాల్లో ఛాతిపై ఒత్తిడి ఇవ్వడం, కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం రెండుమూడు రెట్లు పెరుగుతుందని వివరించారు.

ప్రతి ఒక్కరూ ఈ ప్రాథమిక నైపుణ్యం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మ, ప్రజా ఆరోగ్య నర్సు నూర్జహాన్ బేగం, నర్సింగ్ అధికారులు రత్న మేరీ, శివకుమార్, ఆరోగ్య సహాయకులు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, మహిళా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో ఘనంగా ఆర్,ఎస్,ఎస్, శతాబ్ది ఉత్సవాలు

రంగారెడ్డి, అక్టోబర్ 14 (సూర్య సేన) : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్ ) శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఘన ర్యాలీ నిర్వహించారు. షాద్ నగర్ లోని జగన్నాథ బస్తీ నుంచి, " పథ సంచాలన్" నిర్వహించారు. జగన్నాథ బస్తి నుంచి ప్రారంభమైన ర్యాలీ మల్లికార్జున కాలనీ లోని పార్క్ వరకు జరిగింది. అనంతరం జరిగిన సభలో సభను ఉద్దేశించి పలువురు వక్తలు ప్రసంగిస్తూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మాతా శ్రీ జానకమ్మ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కృషివలనే దేశభక్తి ఒక ప్రాథమిక విలువగా అభివృద్ధి చెందిందని అన్నారు రాజకీయ పరిధి నుంచి చూసేవారికి



ఆర్ఎస్ఎస్ అర్థం కాదని దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఆర్ఎస్ఎస్ అంటే అర్థమవుతుందని అన్నారు. 1925లో కేశవబలి రామ్ హెగ్డేవర్ విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా నాగిళ్ల కుమార్, బండారి రమేష్, నాగిళ్ళ ప్రభాకర్, వంశీ, హనుమంత రెడ్డి, నాగిళ్ళ కిషోర్, అందే బాబయ్య, మనోహర్ రెడ్డి, లావణ్య, పద్మావతి, అభినయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గౌరవం

**– డా. జే. ప్రసన్న కుమారి కి ఘన సన్మానం**




హుజూర్నగర్ ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్య సేన) : ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్లోబల్ గ్యాన్ అకాడమీ%-%కడప ఆధ్వర్యంలో, కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో నిర్వహించిన గ్లోబల్ ఇంటర్నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్స్%-%2025లో తెలంగాణ మోడల్ స్కూల్, గడ్డిపల్లి (సూర్యాపేట జిల్లా) ప్రిన్సిపాల్ డా. జే. ప్రసన్న కుమారి అంతర్జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ హుజూర్నగర్‌లో క్రాఫ్ట్ టీచర్ కే. లక్ష్మి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సమక్షంలో డా. ప్రసన్న కుమారి కి ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయ వృత్తిని సేవగా భావిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తన కృషి కొనసాగిస్తానని డా. ప్రసన్న కుమారి తెలిపారు.

# చేప చర్మంతో దూడకు చర్మ గ్రాఫ్టింగ్ వైద్యం!



**– జిల్లాలో పశువుల్లో తొలిసారి అరుదైన శస్త్రచికిత్స**

**– కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో వైద్య అద్భుతం**

కోదాడ ప్రతినిధి, అక్టోబర్ 14 (సూర్యసేన) : పశువుల్లో తొలిసారిగా చేప చర్మం ద్వారా చర్మ గ్రాఫ్టింగ్ వైద్యం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ అరుదైన శస్త్రచికిత్సతో తీవ్ర గాయాలు పొందిన దూడ కాలి చర్మం పునర్నిర్మాణం జరిగింది. పశువుల కొనుగోలు%-%అమ్మకాలతో జీవనోపాధి కొనసాగిస్తున్న తిరుమల వెంకయ్యకు చెందిన దూడ, పశువుల సంత సమీపంలోని ప్రహరీ గోడ పక్కన కట్టేసి ఉంచిన ట్రాలీ ఆటో వెనుక భాగానికి కట్టబడి ఉండగా, డ్రైవర్ గమనించకుండా ఆటో నడపడంతో దూడ సిమెంట్ రోడ్డు మీద ఈడ్చుకుపోయింది. పక్కవారు వెంటనే ఆపి విడిపించే సమయానికి దూడ కాలి ఎముక విరిగి, చర్మం, కండరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తదుపరి వైద్యం కోసం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువచ్చిన దూడను అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య పరిశీలించి, తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా తొలుత పది రోజుల పాటు మందుల చికిత్స చేశారు. వాపు తగ్గిన అనంతరం మంగళవారం చేప చర్మం ద్వారా చర్మ గ్రాఫ్టింగ్ చేశారు. ఈ ప్రక్రియలో తిలాపియా (పాంప్లెట్) రకానికి చెందిన చేపల చర్మాన్ని ఉపయోగించారు. ముందుగా చర్మాన్ని శుభ్రపరచి నార్మల్ సలైన్‌లో 8 గంటలు, అనంతరం జెంటామైసిన్ యాంటీబయాటిక్ ద్రావణంలో మరో 8 గంటలు నానబెట్టి, శుభ్రపరిచి, ఒక రోజు ఫ్రీజ్‌లో గడ్డకట్టించి తర్వాత దూడ కాలి గాయ ప్రాంతంలో ప్రతిస్థాపించారు. గాయంతో దూడ చనిపోతే గేదె పాలు ఆగిపోతాయని, నెలకు సుమారు రూ.10 వేల వరకు నష్టం వాటిల్లుతుందని యజమాని ఆందోళన చెందగా, చేప చర్మం గ్రాఫ్టింగ్ విజయవంతం కావడంతో అతను సంతోషం వ్యక్తం చేశారు. కాస్మోటిక్ సర్జరీలో వాడే చిన్న టెక్నిక్ ఆధారంగా చేప చర్మం ద్వారా దూడ గాయానికి చికిత్స చేయడం తమకు సవాల్‌గా ఉన్నా, పూర్తిగా విజయవంతమైందని డా. పి. పెంటయ్య తెలిపారు. దూడ కాలి ఎముకను సరిచేసి త్వరలో పూర్తిగా ఆరోగ్యంగా చేస్తామని ఆయన తెలిపారు. చికిత్సా కార్యక్రమంలో సిబ్బంది చంద్రకళ, అఖిల్ సాగర్ పాల్గొన్నారు.

# భారత మార్కెట్‌లో టాటా మోటార్స్ హవా...!




ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): దేశీయ ప్రముఖ ఆటో మొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ భారత ఆటోమొబైల్ రంగంలో తాజాగా ఓ మైలురాయి సాధించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో కంపెనీ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా రిటైల్ అమ్మకాలతో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇదే సమయంలో మార్కెట్‌లో ఇప్పటికే కీలక స్థానంలో ఉన్న మారుతీ సుజుకీ తన ఆధిపత్యాన్ని మరింత చాటగా.. హ్యుందాయ్, కియా వంటి ఇతర కంపెనీలు అమ్మకాల్లో వెనుకబడ్డాయి. వాహన్ పోర్టల్ విడుదల చేసిన లెక్కల ఆధారంగా ఈ సమాచారం వెల్లడైంది. స్పష్టంగా చెప్పాలంటే సెప్టెంబర్‌లో టాటా మోటార్స్ 40,594 కార్లను విక్రయించింది. అందులోనూ నెక్సాన్ మోడల్ విపరీతంగా డిమాండ్ ఉన్నది. ఈ ఒక్క మోడల్‌నే 22,500 యూనిట్లకుపైగా అమ్ముడయ్యింది. కంపెనీ మార్కెట్ వాటా 11.52 శాతం నుంచి 13.75 శాతానికి పెరిగింది. ఇదిలా ఉంటే.. ప్యాసింజర్ వాహనాల్లో మారుతీ సుజుకీ దూసుకెళ్లింది. మొత్తం 1,23,242 యూనిట్లు విక్రయించి, మార్కెట్‌లో 41.17 శాతం వాటాను సొంతం చేసుకుంది. గతేడాదితో పోలిస్తే సంస్థ విక్రయాల్లో, వాటాలో స్వల్ప మెరుగుదల కనిపించింది. ఇక మూడోస్థానాన్ని స్థానాన్ని మహీంద్రా అండ్ మహీంద్రా దక్కించుకుంది. థార్, స్కార్పియోకు డిమాండ్ రాగా.. 37,659 కార్లు విక్రయించి 12.58 శాతం వాటా సాధించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఈసారి మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. గత సంవత్సరం ఇదే సమయంలో 38,833 కార్లు అమ్మిన సంస్థ.. ఈ సెప్టెంబర్‌లో మాత్రం 35,812 యూనిట్ల అమ్మకాలకే పరిమితమైంది. దీంతో కంపెనీ మార్కెట్ షేర్ 13.72 శాతం నుంచి 11.96 శాతానికి పడిపోయింది. అలాగే కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ తమ మార్కెట్ వాటాను కోల్పోయాయి. దేశవ్యాప్తంగా ప్యాసింజర్ కార్ల మొత్తం అమ్మకాలు ఈ నెలలో 6 శాతం పెరిగి 2,99,369 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇక ద్విచక్ర వాహనాల విభాగంలో హీరో మోటోకార్ప్ తన మార్కెట్ హోల్డింగ్‌ను 22.48 శాతం నుంచి 25.1 శాతానికి పెంచుకుంటూ ముందంజ వేసింది. మరోవైపు, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా తన వాటాను 27.7 శాతం నుంచి 25.05 శాతానికి కోల్పోయింది. టీవీఎస్ మోటార్ సంస్థ మాత్రం మార్కెట్ వాటాలో పురోగతి సాధించింది. మొత్తం మీద టూవీలర్ అమ్మకాలు 6.5 శాతం వృద్ధి చెందినట్లుగా డేటా తెలిపింది.

## అమెరికా అప్పులు తీర్చుకునేందుకే.. బంగారం ధరను అంతగా పెంచేస్తుందా!





ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): ప్రపంచ మార్కెట్‌లో ఇటీవల బంగారం ధర అనూహ్యంగా పెరిగిపోయింది. ఇలా రికార్డు స్థాయిలో పెరగడం ఒక అడ్డంకి ప్రణాళికా లేదా అమెరికా రుణ సంక్షోభాన్ని అధిగమించడానికి ఒక రహస్య నాటకమా అన్న షాడో థియరీ ప్రచారంలో ఉంది.ప్రస్తుత మార్కెట్ ధరతో లెక్క కడితే అమెరికాలో బంగారం పుస్తక విలువ 11 బిలియన్ డాలర్ల నుంచి ఒక ట్రిలియన్ డాలర్‌కు పెరుగుతుంది. ఈ పెరుగుదలతో అమెరికా సులభంగా తన అప్పులు తీర్చేయవచ్చు. దీంతో ఆ దేశానికి ఇప్పుడు కొత్త అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా, ఆస్తుల అమ్మకాలు జరపకుండా ఆకస్మిక లాభం చేకూరుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. లింక్డ్ ఇన్‌లో వచ్చిన ఒక పోస్ట్ ప్రకారం 1970 నుంచి చూస్తే బంగారం రాబడి 649 రెట్లు ఉంది. ఈ లోహం ఇటీవలి పెరుగుదలకు నిజమైన కారణమేమిటనే లోతైన చర్చకు దారి తీసింది. పెరుగుతున్న రుణాన్ని భర్తీ చేయడానికి అమెరికా తన బంగారు నిల్వలను తిరిగి అంచనా వేయడానికి సిద్ధమవుతుండవచ్చు అన్న సిద్ధాంతం ప్రచారంలో ఉంది. అమెరికా ఇప్పటికీ తన బంగారాన్ని ఫెడరల్ రిజర్వ్ పుస్తకాలలో 1970లో నిర్ణయించిన ఔన్స్‌కు కేవలం 42.22 డాలర్ల ప్రకారం (ప్రస్తుతం 3,000 డాలర్లు) మాత్రమే నమోదు చేసిందని సీనియర్ సలహాదారు ఆసిన్ గుప్తా తెలిపారు. అయితే బంగారం 10 రెట్లు పెరిగిన ప్రకారం లెక్క వేసినా అమెరికా ట్రిలియన్ డాలర్ల రుణాన్ని తుడిచిపెట్టేస్తుందని ఆశిష్ యూ అనే మరో ఆర్థిక నిపుణుడు తెలిపాడు. అయితే ఇది డాలర్ పతనానికి దారి తీస్తుందని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుందని హెచ్చరించారు. ఈ వాదనను మరో ఆర్థిక వేత్త సేనుగుప్తా ఖండించారు. బంగారం బలపడితే డాలర్ కూడా బలంగా ఉంటుందని ఆయన అన్నారు.

# మార్ట్‌కు 3 నెలల్లోనే వందల కోట్ల లాభం..





ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): భారతదేశంలోని ప్రజలకు.. ముఖ్యంగా సిటీల్లో ఉండే వారికి డీమార్ట్ గురించి తెలిసే ఉంటుంది. ఇది కిరాణా కింగ్‌గా పేరుగాంచింది. సామాన్యులు సహా ధనవంతులు కూడా కిరాణా సామగ్రి నుంచి ఫర్నీచర్, దుస్తులు, ఫుట్‌వేర్ ఇతర అన్ని రకాల వస్తువుల కోసం డీమార్ట్‌ను సందర్శిస్తుంటారు. ఎప్పుడూ జనం తాకిడి ఉంటుంది.
శని, ఆదివారాల్లో ఇంకా ఎక్కువగా ఉంటుంది. అన్ని రకాల కిరాణా సామగ్రి.. పప్పులు, ఉప్పులు, ఆయిల్ ప్యాకెట్లు, డైరీ ప్రొడక్ట్స్, ఫర్నీచర్, ఫుట్‌వేర్, డ్రెస్సెస్, స్టీల్ సామగ్రి ఇలా ఇంట్లో అవసరమయ్యే వస్తువుల్లో మెజార్టీ ఇక్కడ అందుబాటులో ఉంటాయని చెప్పొచ్చు. మరి ఇలాంటి డీమార్ట్ స్టోర్లు దేశవ్యాప్తంగా వందల్లో ఉంటాయి. ఇక్కడ లాభాలు ఎలా వస్తాయో మీరు ఎప్పుడైనా తెలుసుకున్నారా.. తెలుసుకోవాలన్నా కోరిక కలిగిందా..? డీమార్ట్ రిటైల్ చెయిన్స్ నిర్వహిస్తున్న దాని మాతృ సంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్.. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం ఫలితాల్ని తాజాగా విడుదల చేసింది. ఈ జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ నికర లాభం 3.9 శాతం పెరిగి రూ. 684.8 కోట్లుగా నమోదైంది. అంటే 3 నెలల్లో ఇంత లాభం వచ్చిందన్నమాట. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ. 659.4 కోట్లుగా ఉండేది. లాభం ఇక్కడ కాస్త పెరిగింది. ఇక సంస్థ కార్యకలాపాల ఆదాయం ఇదే 3 నెలల కాలంలో 15.4 శాతం పెరిగి రూ. 16,676.3 కోట్లుగా వచ్చింది. అంతకుముందు అంటే 2024-25 ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబరులో ఇది రూ. 14,444.5 కోట్లుగా ఉండేది. ఇక అవెన్యూ సూపర్‌మార్ట్స్ మొత్తం వ్యయాలు 16 శాతం పెరిగి రూ. 15,751.08 కోట్లుగా ఉంది. ఈ ముంబై ప్రధాన కేంద్రంగా ఉన్న రిటైలర్.. జులై- సెప్టెంబరులో కొత్తగా 8 స్టోర్లను యాడ్ చేస్కొని.. మొత్తం సంఖ్యను 432 స్టోర్లకు చేర్చుకుంది. కంపెనీ ప్రకటన ప్రకారం.. ఇక్కడ పాత స్టోర్లలోనే వృద్ధి ఎక్కువగా ఉంది. అంటే కొత్త స్టోర్లలో ఇంకా అంతగా ఆదాయం రాట్లేదని వెల్లడించింది. ఇక తమ మొత్తం ఆదాయంలో 57 శాతం వరకు.. ఫుడ్, గ్రాసరీ ప్రొడక్ట్స్ ఉన్నట్లు తెలిపింది. జనరల్ మర్చండైజ్, దుస్తుల వాటా 19.7 శాతం, నాన్ ఫుడ్ ఎఫ్ఎంసీజీ వాటా 20.2 శాతంగా ఉంది.

## ఎన్ఎస్ఈపై 40 కోట్ల సైబర్‌దాడులు...





ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)పై రోజూ దాదాపు 15- 17 కోట్ల సైబర్ దాడులు జరుగుతున్నాయని ఎన్ఎస్ఈ సీనియర్ అధికారి తెలిపారు. రోజూ ఇంత భారీ సంఖ్యలో దాడులను సమర్థంగా ఎదుర్కోవడం సవాలే అయినా, సమర్థంగా తిప్పికొడుతున్నట్లు పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఒక రోజులో 40 కోట్ల సైబర్ దాడులను ఎదుర్కొన్నట్లూ ఆయన వెల్లడించారు. ఒక రోజులో ఎదురైన సైబర్ దాడుల్లో ఇప్పటి వరకు ఇదే అత్యధికమని వివరించారు. సైబర్‌దాడులను ఎదుర్కునేందుకు ప్రత్యేకంగా నియమితులైన సైబర్ వారియర్స్.. రోజంతా ఎన్ఎస్ఈ వ్యవస్థలను కాపాడుతూ ఉంటారని వెల్లడించారు. ఎంత భారీగా సైబర్‌దాడులు జరిగినా, సిబ్బంది అప్రమత్తత..
అధునాతన వ్యవస్థలు - సాంకేతికత కారణంగా ఎన్ఎస్ఈ కి ఎటువంటి నష్టం చోటుచేసుకోలేదని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో దాడులను సైబర్ వారియర్స్ తిప్పికొడుతున్నారని వెల్లడించారు. తన కార్యకలాపాలు సురక్షితంగా ఉండటం కోసం ఎన్ఎస్ఈ బలమైన సైబర్ సెక్యూరిటీ ప్రమాణాలను రూపొందించి, అమలు చేస్తోందని తెలిపారు. ఎన్ఎస్ఈ అకాడమీ ద్వారా సైబర్ సెక్యూరిటీ ఫండమెంటల్స్ ప్రోగ్రామ్‌లో శిక్షణ కూడా నిర్వహిస్తోందని వెల్లడించారు.

## అభివృద్ధికి చిహ్నంగా ముందుకెళ్తోన్న రియల్ ఎస్టేట్...




ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): రాష్ట్రంలో అభివృద్ధికి చిహ్నంగా రియల్ ఎస్టేట్ ముందుకువెళ్తొందని, కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనను చాలా కీలకంగా ముందుకు తీసుకెళ్తొందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి రూ. లక్ష 80వేల కోట్ల చేస్తున్నామన్నారు. మన దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలని ప్రధాని నరేంద్రమోడీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఆదివారం నేషనల్ రియల్ ఎస్టేట్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్ లో నిర్వహిస్తున్న 15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2047 లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చెందిన దేశాల వరుసలో మన దేశం ఉండాలని పేర్కొన్నారు.
దేశంలో ప్రతి శాఖకు మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో అత్యధిక కల్పన చేస్తున్నామ న్నారు. ప్రపంచంలో 4వ ఆర్థిక ఎకనామిగా అభివృద్ధి చెందుతున్నామని, ప్రధాని నరేంద్ర మోడీ సంస్కరణలు లేకుండా అభివృద్ధి పనులు చేయమని పేర్కొంటున్నారని తెలిపారు. 331 లక్షల కోట్లకు మన దేశ జిడిపి పెరిగిందని, 20 మంది ప్రజలు దారిద్ర్య రేఖ నుంచి బయటకు వచ్చారని తెలిపారు. అవినీతి లేని పాలన మోడీ అందిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు తగ్గించారని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సెక్టార్లో రెరా యాక్ట్ మైల్ స్టోన్గా ఉపకరిస్తుందని, జిఎస్టి స్లాబ్ తగ్గడంతో రియల్ ఎస్టేట్కు బాగా లాభం జరిగిందని పేర్కొన్నారు. 2024-25లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు కాదు, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సెప్టెంబర్ లో రూ. కోటి పైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం అని చెప్పారు.
భారత్లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే%ా% అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా.. చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముందని అని అభిప్రాయపడ్డారు.

## ఉద్యోగులపై ఎస్బీఐ కీలక ప్రకటన...




ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): భారతదేశంలో ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు ఇది సేవలు అందిస్తోంది. ఎక్కువ మంది వినియోగించే బ్యాంకుల్లో ఇది ముందు వరుసలో ఉంటుంది. ఇది ఒక ఫార్చ్యూన్ 500 కంపెనీ. మల్టీనేషనల్, పబ్లిక్ సెక్టార్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీగా ఉంది. బ్యాంక్ రికార్డుల ప్రకారం చూస్తే.. ఎస్బీఐ కస్టమర్ల సంఖ్య 50 కోట్లకుపైగానే ఉంది. మొత్తం 22,500 కుపైగా బ్రాంచ్‌లు ఉన్నాయి. 63 వేలకుపైగా ఏటీఎంలను నిర్వహిస్తోంది. ఇంట్లో కచ్చితంగా ఒకరికి ఈ అకౌంట్ ఉంటుందనడంలో సందేహం లేదు. ఈ అతిపెద్ద బ్యాంక్ ఇప్పుడు ఒక కీలక ప్రకటన చేసింది.
ఉద్యోగుల లింగ వైవిధ్యాన్ని పెంచేందుకు.. ఒక వినూత్న వ్యూహాన్ని రూపొందించింది. ఇక్కడ మహిళా ఉద్యోగులకు సంబంధించి.. గొప్ప మనసు చాటుకుంది. తమ సిబ్బందిలో మహిళా ఉద్యోగుల్ని పెంచడమే లక్ష్యంగా.. 2030 నాటికి తమ ఉద్యోగుల్లో సుమారు 30 శాతం వరకు మహిళా సిబ్బంది ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఎస్బీఐలో మొత్తం ఉద్యోగుల సంఖ్య.. 2.40 లక్షలకుపైగానే ఉంది. ఇది దేశంలోని ఇతర ఏ బ్యాంకింగ్ సంస్థల్లోనైనా అత్యధికం కావడం విశేషం.దీనికి సంబంధించి.. ఎస్బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కిషోర్ కుమార్ పోలుదాసు.. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఫ్రంట్‌లైన్ సిబ్బంది విషయానికి వస్తే మహిళలు 33 శాతం ఉన్నారు. కానీ మొత్తం ఉద్యోగుల్లో వారి శాతం 27 గానే ఉంది. దీనిని 30 శాతానికి చేర్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు.. బ్యాంక్ తదనుగుణంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళలు అన్ని స్థాయిల్లో అభివృద్ధి చెందేందుకు అనువైన కార్యాలయాన్ని సృష్టించేందుకు బ్యాంక్ కట్టుబడి ఉన్నట్లు కిషోర్ కుమార్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఎంపవర్ హర్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రకటించింది. నాయకత్వ పాత్రల్లో.. మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఇనిషియేటివ్ ఇది. ఇక్కడ మహిళా ఉద్యోగుల్ని గుర్తించి.. వారికి నాయకత్వ శిక్షణ, కోచింగ్ సెషన్ల ద్వారా మార్గనిర్దేశం చేస్తారు.
పనిచేసే తల్లుల కోసం క్రెచ్ అలవెన్స్ అందిస్తుంది. మెటర్నిటీ, ఇతర సెలవులు లేదా దీర్ఘకాలిక అనారోగ్యం తర్వాత తిరిగి విధుల్లో చేరే మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది. మహిళా ఉద్యోగుల అన్ని ఆరోగ్య అవసరాల్ని గుర్తించి.. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్స్, గర్భిణీ సిబ్బందికి పోషకాహార భత్యం, గర్భాశయ క్యాన్సర్ టీకా డ్రైవ్స్‌ను కూడా బ్యాంక్ ప్రవేశపెట్టింది.

## భారత్‌లో యాపిల్ రికార్డు స్థాయి అమ్మకాలు



ముంబై, అక్టోబర్, 14 (సూర్యసేన ప్రతినిధి): దేశంలో టెక్ దిగ్గజం యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 9 బిలియన్ డాలర్ల(రూ. 79.44 వేల కోట్ల)కు చేరుకున్నాయి. మొత్తం అమ్మకాల్లో కంపెనీ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐఫోన్ ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి.దీని తర్వాత మ్యాక్‌బుక్ కంప్యూటర్‌లకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. ముఖ్యంగా దేశీయ మార్కెట్లో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కంపెనీ రిటైల్ స్టోర్ల సంఖ్యను వేగంగా పెంచుతోంది. ఇదే సమయంలో స్థానిక ఉత్పత్తిని పెంచడం, విడిభాగాల విషయంలోనూ స్థానికంగా సోర్సింగ్ చేస్తుండటంతో డిమాండ్‌కు తగిన స్థాయిలో మార్కెట్లో ఐఫోన్‌ల లభ్యత అమ్మకాలు గణనీయంగా పెరిగేందుకు దోహదపడ్డాయి. యాపిల్ తయారీకి సంబంధించి భారత్‌కు కీలక కేంద్రంగా ఎంచుకుంటోంది. ప్రస్తుతం ప్రతి ఐదు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లోనే తయారవుతోంది. కంపెనీ చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, మనదేశంలోనే ఐదు ప్లాంట్లలో ఉత్పత్తిని విస్తరించింది. ఈ పరిణామాలే యాపిల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగేందుకు మద్దతిచ్చాయి. రిటైల్ స్టోర్ల సంఖ్యను పెంచుతూనే, స్థానిక డిమాండ్ ఆధారంగా కంపెనీ భారత మార్కెట్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# మీసాల పిల్లా... లెక్క సరిపోయిందే



మన శంకరవరప్రసాద్ గారు నుంచి మీసాల పిల్ల వీడియో ప్రోమో వచ్చినప్పుడు దర్శకుడు అనిల్ రావిపూడి కొంత మిక్స్డ్ రెస్పాన్స్ అందుకున్నాడు. ట్యూన్ క్యాచీగా ఉన్నప్పటికీ కేవలం ఒక్క లైనే ఉండటం, కాస్ట్యూమ్స్ ప్లస్ బ్యాక్ గ్రౌండ్ మీద కొంత నెగటివ్ టాక్ వినిపించడం సోషల్ మీడియాలో కనిపించింది. ఇవాళ ఫుల్ సాంగ్ వదిలేశారు. సంక్రాంతికి వస్తున్నాంలో గోదారి గట్టు మీద రామ చిలకవేకు పని చేసిన టీమే ఇందులోనూ పాలు పంచుకుంది. భాస్కరభట్ల సాహిత్యానికి భీమ్స్ సిసిరోలియో కంపోజింగ్ లో ఈసారి రమణ గోగుల బదులు ఉదిత్ నారాయణ్ వచ్చారు. మధుప్రియ స్థానంలో శ్వేతా మోహన్ గాత్రం ఇచ్చారు. భార్య భర్తల మధ్య గొడవలు, కోపాలు తాపాలు, విడిచి వెళ్లిపోయిన సతీమణి కోసం మగాడు పడే తిప్పలు అన్నీ చాలా క్యూట్ గా వర్ణించారు భాస్కరభట్ల. ఖరీదైన ఇంటీరియర్ లో షూట్ చేయడం వల్ల రిచ్ లుక్ ఉంది. అయితే ఫ్యాన్స్ ఎదురు చూసిన చిరంజీవి వింటేజ్ స్టెప్స్ ని డాన్స్ మాస్టర్ విజయ్ పోలంకి కంపోజ్ చేసిన తీరు సింపుల్ గా ఉన్నా స్వీట్ గా అనిపించింది. డెబ్బై ఏళ్ళ వయసులో మెగాస్టార్ నుంచి ఇంతకన్నా ఎక్కువ గ్రేస్ ఆశిస్తే అత్యాశే. ఆయనతో నయనతార కెమిస్ట్రీ బాగా పండింది. సైరాలో భార్యాభర్తలుగా, గాడ్ ఫాదర్ లో అన్నా చెల్లెలుగా నటించిన చిరు నయన్ ఈసారి విడిపోయిన కపుల్ గా మారారు. మొత్తంగా చెప్పాలంటే స్లో పాయిజన్ లా ఈ మీసాల పిల్ల జనాలకు కనెక్ట్ కావడం ఖాయం. ఇప్పటికే బోలెడు రీల్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు ఫుల్ సాంగ్ వచ్చింది కాబట్టి ఇవి మరిన్ని పెరగబోతున్నాయి. ఇంకా విడుదల తేదీ ఖరారు చేయని మన శంకరవరప్రసాద్ గారు జనవరి 12 ఆప్షన్ పరిశీలనలో పెట్టింది. కన్ఫామ్ చేయలేదు. ఈ నెల 21 వెంకటేష్ కీలక షెడ్యూల్ లో జాయిన్ కాబోతున్నారు. నవంబర్ చివరికల్లా మొత్తం పూర్తి చేసే సంకల్పంతో ఉన్న అనిల్ రావిపూడి డిసెంబర్ మొత్తం ప్రమోషన్ల కోసం ప్లాన్ చేసుకుంటున్నాడు. ఎలాంటి వాయిదాలు పడే సూచనలు అయితే ముమ్మాటికీ లేవు.


# కాంతారను కాపాడిన కోర్టు తీర్పు

బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ ఇంకా థియేటర్ రన్ బలంగా కొనసాగిస్తూనే ఉంది. తెలుగులో నెమ్మదించినప్పటికీ మళ్లీ దీపావళికి పికప్ అవుతుందన్న నమ్మకం బయ్యర్లలో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా విడుదలకు ముందు కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన ధరల నియంత్రణ జిఓ మీద హొంబాలే ఫిలిమ్స్ తో పాటు మల్టీప్లెక్స్ అసోసియేషన్ కోర్టుకు వెళ్లడం, వాళ్లకు అనుకూలంగా వాయిదా తీర్పు రావడం చేసిన మేలు అంతా ఇంతా కాదు. ఇప్పటిదాకా శాండల్ వుడ్ లో కాంతారా చాప్టర్ 1 వసూలు చేసిన గ్రాస్ సుమారు 160 కోట్లకు పైనే ఉంటుందని అక్కడి ట్రేడ్ రిపోర్ట్. ఒకవేళ జిఓ యధాతథంగా అమలైపోయి టికెట్ రేట్ 200, 236 రూపాయలు మించకపోయి ఉంటే ఇప్పుడొచ్చిన మొత్తంలో కనీసం 50 కోట్లకు పైగా చిల్లు పడేదని ఓపెన్ గా చెప్పేస్తున్నారు. అంటే ఒక పెద్ద ఏరియాకు పాడుకున్నంత సొమ్ము ఇది. ఈ రకంగా చూసుకుంటే న్యాయస్థానం జడ్జ్ మెంట్ వల్ల కాంతారా చాలా పెద్ద ప్రయోజనం పొందింది. ఎందుకంటే బెంగళూరు మల్టీప్లెక్సుల్లో స్క్రీన్లు, వసతులను బట్టి 500 నుంచి 2000 రూపాయల దాకా టికెట్ రేట్లు ఉన్నాయి. అవన్నీ తగ్గించుకోవాల్సి వచ్చేది. తీర్పుకు ముందు దాన్ని పాటించారు కూడా. ఆ కొంత టైంలోనే జనాలు తక్కువ ధరల్లో ఎంజాయ్ చేశారు. అయితే కోర్టు ఇచ్చింది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. త్వరలో జరగబోయే వాయిదాలో సిద్దరామయ్య సర్కార్ తమవైపు వాదనలతో సిద్ధంగా ఉంది. ఒకవేళ అవి బలంగా ఉంటే జీవో మళ్లీ తిరగదోడే అవకాశాలు లేకపోలేదు. అదే జరిగితే భవిష్యత్తులో రాబోయే రాజా సాబ్, టాక్సిక్, అఖండ 2 లాంటి ప్యాన్ ఇండియా మూవీస్ కి సమస్య వస్తుంది. కానీ విశ్లేషకులు మాత్రం



అంత రిస్క్ ఉండకపోవచ్చని, మధ్యేమార్గంగా ఒక పరిష్కారం దొరుకుతుందని అంటున్నారు. గవర్నమెంట్ మాత్రం పరిమితి ఉండాల్సిందేనని పట్టు బడుతోంది. ఏదైతేనేం కాంతారా చాప్టర్ 1 క్షేమంగా లాభాలు కళ్లజూసి కలెక్షన్ల పండగ చేసుకుంది.

# ఉస్తాద్ తర్వాత పవన్ ప్లానింగ్ ఏంటి



సినిమాల పరంగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు ఉస్తాద్ భగత్ సింగ్ తో పూర్తయిపోయాయి. నిర్మాత రామ్ తాళ్ళూరిది ఒక్కటే బ్యాలన్స్ ఉంది. అయితే ఆయన ఇప్పటికిప్పుడు చేయమని ఒత్తిడి పెట్టడం లేదు. కాకపోతే దర్శకుడు సురేందర్ రెడ్డి ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేసి ఉంచాడు కాబట్టి వేగంగా షూటింగ్ చేసే సాధ్యాసాధ్యాలు ఉంటే చెప్పమని పవన్ ఆల్రెడీ ఈ టీమ్ తో మాట్లాడినట్టు ఇన్ సైడ్ టాక్. అయితే ముందు అనుకున్న కథ ప్రకారం హైదరాబాద్, అమరావతిలోనే తీసే వీలు ఇందులో లేదట. అందుకే మార్పుల కోసం సూరి కొంత టైం అడిగినట్టు వినికిడి. ఇది పక్కనపెడితే పవన్ డేట్ల కోసం ప్రయత్నిస్తున్న నిర్మాతలు ఇంకా ఉన్నారు.

వకీల్ సాబ్ తర్వాత మళ్ళీ ఇంకో సినిమా చేసేందుకు నిర్మాత దిల్ రాజు మహా ఉత్సాహంగా ఉన్నారు. ఓజి నైజావ్ హక్కులు భారీ లాభాలు ఇవ్వడంతో మరింత కిక్ వచ్చేసింది. అయితే పవన్ అంత సులభంగా అంగీకారం తెలిపే పరిస్థితి లేదు. ఇంకో మూడేళ్ళలో ఎన్నికలు వస్తాయి. కూటమిని మళ్ళీ అధికారికంలో తేవాలని కంకణం కట్టుకున్న పవన్ కళ్యాణ్ కు ఉపముఖ్యమంత్రిగా చివరి రెండు సంవత్సరాలు చాలా కీలకం. జనసేనని బలోపేతం చేసుకోవడం, ఎలక్షన్ల కోసం కార్యాచరణ, చంద్రబాబు ప్రభుత్వంతో మంతనాలు ఇలా సవాలక్ష వ్యవహారాలకు తోడు వివిధ శాఖలు, పిఠాపురం అభివృద్ధి ఇవన్నీ చూసుకోవాలి.

ఇంత టైట్ షెడ్యూల్ లో అసలు పవన్ కు సినిమాల గురించి ఆలోచించే ఓపిక తీరిక ఉండవు. అందుకే ఓజితోనే అభిమానులు తమ ఆకలిని పూర్తిగా తీర్చుకున్నారు. ఇకపై ఏది వచ్చినా బోనస్ గానే ఫీలవుతారు. ఉస్తాద్ భగత్ సింగ్ అనుకున్న దాని కంటే చాలా బాగా వచ్చిందని ఇన్ సైడ్ టాక్. అది కూడా హిట్టయితే పవన్ మీద మరింత ఒత్తిడి తోడవుతుంది. నటన కొనసాగించమని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తారు. సురేందర్ రెడ్డి కాకుండా ఓజి సీక్వెల్ లేదా ప్రీక్వెల్ తప్ప ఇంకేవి ఆయన మనసులో లేవని సన్నిహిత వర్గాల కథనం. ఇంకొంత కాలం ఆగితే తప్ప దీనికి సంబంధించిన క్లారిటీ రాదు. అప్పటిదాకా వెయిట్ చేయడమే.

# 2024 దీపావళి మ్యాజిక్ రిపీటవుతుందా?



ఏదైనా పెద్ద పండుగ వచ్చిందంటే ఒకేసారి మూణ్నాలుగు సినిమాలు వచ్చి పడిపోతుంటాయి. సంక్రాంతికి ఈ రకమైన పోటీ ప్రతిసారీ ఉండేదే. ఆ తర్వాత ఎక్కువ సినిమాలు రిలీజయ్యే పండుగలు దసరా, దీపావళిలే. ఐతే ఈ ఏడాది దసరాకు వారం గ్యాప్‌లో 'ఓజీ', 'కాంతార: చాప్టర్-1' లాంటి భారీ చిత్రాలు రిలీజయ్యాయి. రెండూ మంచి ఫలితాన్నే అందుకున్నాయి. కానీ దీపావళికి మాత్రం మూడు రోజుల వ్యవధిలో నాలుగు సినిమాలు రిలీజైపోతున్నాయి.

వాటిలో ఏవి బాగా ఆడతాయి.. ఏవి దెబ్బ తింటాయి అని అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. సాధారణంగా ఇలా బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ ఉన్నపుడు ఒకట్రెండు బాగా ఆడడం, మిగతావి దెబ్బ తినడం చూస్తుంటాం. కానీ గత ఏడాది దీపావళికి మాత్రం టాలీవుడ్ బాక్సాఫీస్‌లో ఎన్నడూ చూడని ఒక మ్యాజిక్ జరిగింది. పోటీలో ఉన్న మూడు చిత్రాలూ వాటి వాటి స్థాయిలో బాగా ఆడాయి.

కిరణ్ అబ్బవరం సినిమా 'క' పెద్ద హిట్టయింది. టాక్ ప్రకారం చూస్తే దుల్కర్ సల్మాన్ సినిమా 'లక్కీ భాస్కర్' బ్లాక్ బస్టర్ కావాల్సింది. ఐతే అది కూడా హిట్ అనిపించుకుంది. ఇక తమిళ అనువాదం 'అమరన్' ఎవ్వరూ ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయింది. ఇలా మూడు సినిమాలూ బాగా ఆడి మోస్ట్ సక్సెస్ ఫుల్ దీపావళి సీజన్‌గా 2024 నిలిచింది. మరి ఈ ఏడాది కూడా అలాంటి మ్యాజిక్ వర్కవుట్ అవుతుందేమో అని సినీ పండితులు చూస్తున్నారు.

ఈసారి పోటీలో ఉన్న సినిమాలన్నీ కూడా ప్రామిసింగ్‌గానే కనిపిస్తుండడమే అందుక్కారణం. రేసులో ముందుగా రాబోతున్న 'మిత్రమండలి'కి ముందు రోజు పెయిడ్ ప్రిమియర్స్ కూడా వేస్తున్నారంటే టీం కాన్ఫిడెన్స్ అర్థం చేసుకోవచ్చు. జాతిరత్నాలు, మ్యాడ్ తరహాలో మ్యాడ్ ఫన్ ఉన్న సినిమాలా కనిపిస్తోందిది. ఇక సిద్ధు జొన్నలగడ్డ సినిమా 'తెలుసు కదా' ట్రైలర్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సిద్ధు ఇమేజ్‌కు తగ్గ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లా కనిపిస్తోందీ చిత్రం. రిలీజ్ ముంగిట హైప్ కొంచెం తక్కువ ఉన్నప్పటికీ.. కంటెంట్‌తో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించగలమని టీం భావిస్తోంది.

ఇక ఆ సినిమా రిలీజయ్యే 18నే విడుదల కానున్న తమిళ అనువాదం 'డ్యూడ్' యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇది స్యూర్ షాట్ హిట్ అనే కాన్ఫిడెన్స్ టీంలో ఉంది. ఇక రేసులో చివరగా 19న రాబోతున్న కిరణ్ అబ్బవరం 'కే ర్యాంప్' యూత్‌కు కిక్కిచ్చే సినిమాలానే ఉంది. దీని ట్రైలర్ క్రేజీగా, ఫన్నీగా అనిపించింది. మొత్తానికి అన్ని సినిమాలూ మంచి ఓపెనింగ్సే తెచ్చుకునేలా ఉన్నాయి. మరి అన్నింటికీ టాక్ బాగుండి నాలుగు సినిమాలూ హిట్టయి 2024 మ్యాజిక్‌ను రిపీట్ చేస్తాయేమో చూడాలి.

# లిటిల్ హార్ట్ మౌళి కోసం 'కోటి' ఆఫర్లా?



చిన్న సినిమాగా వచ్చి పెద్ద సెన్సేషన్ గా నిలిచిన లిటిల్ హార్ట్స్ హీరో మౌళి డిమాండ్ మాములుగా లేదు. ఒక అగ్ర నిర్మాణ సంస్థ ఏకంగా కోటి రూపాయలు అడ్వాన్స్ ఇచ్చిందనే వార్త ఒక్కసారిగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఇది తన దృష్టికి తీసుకెళ్తే అలాంటిదేమి లేదని, నెక్స్ట్ చేయబోయే మూవీ మీద వర్క్ చేస్తున్నానని చెప్పి నవ్వుతున్నాడు తప్పించి ఆ వార్తని ధృవీకరించడం లేదు. నిజానికి మౌళి వెనుక ప్రొడక్షన్ హౌసులు పడుతున్న మాట వాస్తవం. డెబ్యూ లాగే యూత్ ఫుల్ స్టోరీస్ తో ఒప్పించేందుకు కొందరు దర్శకులు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంకా ఏదీ ఖరారు చేసుకోలేదు. లిటిల్ హార్ట్స్ కి అయిదు నుంచి పది లక్షల మధ్యలో మాత్రమే మౌళి తీసుకున్నట్టు ఇన్ సైడ్ టాక్. ఎంత హిట్టయినా ఒక్కసారిగా పదింతల రెమ్యునరేషన్ పెరగడం ఉండదు. డిమాండ్ కనిపిస్తున్నప్పటికీ అలా తొందరపడి అంత పెద్ద మొత్తాలు ఎవరూ ఆఫర్ చేయరు. ఏదో యాభై దాకా పలికిందంటే నమ్మొచ్చు కానీ మరీ కోటి అనేది పెద్ద ఫిగరని ఇండస్ట్రీలో మాట్లాడుకుంటున్నారు. సరే ఏది ఎలా ఉన్నా మౌళి రెండో సినిమా మొదలుకావడానికి కొంత టైం పట్టేలా ఉంది. ఇండస్ట్రీ పోకడ ఎలా ఉందంటే హీరోల కంటే నిర్మాతలు ఎక్కువ ఉన్నారు. అందుకే ఫామ్ లో లేనివాళ్లు సైతం బిజీగా ఉన్న ట్రెండ్ గమనించవచ్చు. ఇక్కడి నుంచే మౌళి చాలా జాగ్రత్తగా ఉండాలి. అన్నీ లిటిల్ హార్ట్స్ కాలేవు. ఒక్క ఫ్లాప్ రాత్రికి రాత్రి జాతకాలను మార్చేస్తుంది. అందులోనూ బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ లేకుండా వచ్చినప్పుడు సక్సెస్ ఉంటే తప్ప ఇక్కడ కెరీర్ కొనసాగించడం కష్టం. రవితేజ, నాని, విజయ్ దేవరకొండ లాంటి వాళ్ళు ఇలాంటి ధక్కాముక్కీలు చాలా చూసి తెలివైన ప్లానింగ్ తో ఇక్కడి దాకా వచ్చారు. మౌళికి ఇలాంటి జాగరూకత అవసరం. లిటిల్ హార్ట్స్ నిర్మించిన బ్యానర్ కే తను మరో కమిట్ మెంట్ ఇచ్చాడట. కాకపోతే కథ, దర్శకుడు సిద్ధంగా లేవు. అవి కుదరగానే కొంత ఆలస్యమైనా సరే ఆ సినిమా కూడా ఉంటుంది.

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com